మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | ఆదివారం • 26-3-2023 • సంపుటి:7 • సంచిక:80 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

చైత్రమాసం, ఆదివారం, తిథి: పంచమి, సా. 4.33 వరకు, నక్షత్రం: కృత్తిక, మ.2.01 వరకు, తదుపరి రోహిణి, వర్జ్యం: ఉ.6.58-8.40 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.57-మ.12.46 వరకు, రాహుకాలం: సా.4.54-6.24 వరకు

5జీలో జియో దూకుడు

2 దేశవ్యాప్తంగా లక్ష టవర్లు ఏర్పాటు

బెంగళూరులో కొత్త మెట్రో లైన్‌ను ప్రారంభించిన ప్రధాని

2

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా

రాష్ట్రంలో పొదుపు సంఘాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయి

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

మూడో విడత ఆసరా నిధులు రూ.6,419 కోట్లు విడుదల

అమరావతి, మార్చి 25 (మనం న్యూస్): ఏలూరు జిల్లా దెందులూరు పర్యటనలో భాగంగా.. వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారు. ఈ శనివారం నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు.. 10 రోజుల వరకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మూడవ విడతగా రూ. 6,419.89 కోట్లను జమ చేయనున్నారు. దీని ద్వారా పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటివరకు ఈ వైఎస్సార్ ఆసరా పథకం కింద జగన్ సర్కార్ మొత్తం రూ. 19,178 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ నేపథ్యంలోనే సీఎం జగన్ మాట్లాడుతూ.. తాను పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని, మహిళా సాధికారిత లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. మహిళలకు ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పిస్తోందని.. వ్యాపార దిగ్గజాలతో ఒప్పందం చేసుకొని వ్యాపార మార్గాలు చూపామని.. ఆసరా, చేయూత, సున్నా వడ్డీ ద్వారా మహిళలకు అండగా నిలిచామని చెప్పారు.పొదుపు సంఘాల పనితీరు అద్భుతంగా ఉందన్న సీఎం జగన్.. పొదుపు సంఘాల మహిళలు దేశానికే రోల్‌మోడల్గా నిలిచారని కితాబిచ్చారు. ఇప్పటికే రెండు విడతల్లో రూ.12,758.28 కోట్లు అందించామని.. మూడో విడతలో భాగంగా 78.94 లక్షల మంది లబ్ధిదారులకు రూ.6,419.89 కోట్ల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. బ్యాంకులతో మాట్లాడి వడ్డీ శాతాన్ని తగ్గిస్తున్నామన్నారు. లంచాలు, వివక్ష లేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లోకే డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఆసరా కింద ఇచ్చే డబ్బులు ఎలా వాడుకుంటారో మీ ఇష్టమన్నారు. చంద్రబాబు హయాంలో పొదుపు సంఘాలకు సంబంధించిన సగటున వారికి వచ్చే బ్యాంకుల రుణాలు రూ.14వేల కోట్లు కాగా.. ఈరోజుల బ్యాంకుల ద్వారా ఏటా రూ.30 వేల కోట్లు సగటున అందుతున్నాయని వివరించారు. 99.55 శాతం రుణాలను పొదుపు సంఘాలు చెల్లిస్తున్నారని వెల్లడించారు. బ్యాంకులతో మాట్లాడి వడ్డీ శాతాలను తగ్గించామన్న ఆయన.. ఇంకా తగ్గించేలా బ్యాంకర్లమీద ఒత్తిడి తీసుకొస్తున్నామన్నారు. చంద్రబాబు వల్ల దెబ్బతిన్న పొదుపు సంఘాల ఉద్యమం.. ఇప్పుడు మళ్లీ ఊపిరి పోసుకుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్పీఏలు, ఓవర్ డ్యూ లు 18.36 శాతం ఉండగా.. వైసీపీ హయాంలో 0.45 శాతానికి తగ్గాయని సీఎం జగన్ తెలిపారు. గత ఎన్నికల్లో రుణాలు మాఫీచేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచేశారని ఆరోపించారు. 2016 అక్టోబరు నుంచి సున్నా వడ్డీరుణాల పథకాన్ని సైతం చంద్రబాబు నిలిపేశారని.. దాంతో రూ.3వేల కోట్ల వడ్డీలు, చక్రవడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ పథకాన్ని తీసుకొచ్చి, రూ.3600 కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. ఈ 45 నెలల కాలంలో మీ జగనన్న ప్రభుత్వం.. మహిళా పక్షపాత ప్రభుత్వంగా అడుగులు వేసిందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.2,25,330.76 కోట్లు మహిళలకు ఇచ్చామన్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పేర్కొన్నారు. ఆసరా, చేయూత, సున్నా వడ్డీ ద్వారా అనేక కార్యక్రమాలను క్రోడీకరించామని.. 9 లక్షల మందికిపైగా మహిళలు రకరకాల వ్యాపారాలు చేసుకుంటున్నారని సీఎం జగన్ చెప్పుకొచ్చారు.

మోదీ కళ్లల్లో నాకు భయం కన్పించింది

అదానీపై ప్రశ్నించినందుకే నాపై వేటు

ఇవన్నీ తనను ఏమీ చేయలేవు

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం

పోరాడుతూనే వుంటా

జైల్లో వేసినా వెనక్కి తగ్గను

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మార్చి 25: అదానీపై ప్రశ్నించినందుకే కేంద్ర ప్రభుత్వం తనపై అనర్హత వేటు వేసిందన్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఈ విషయంపై నేడు ప్రత్యేకంగా మీడియాతో మాట్లాడిన ఆయన మోదీ సర్కారుపై తీవ్రంగా మండిపడ్డారు. అదానీ గురించి అడిగినప్పుడు ప్రధాని మోదీ కళ్లల్లో భయాన్ని చూశానని అన్నారు. ఇలాంటి అనర్హతల వంటివి తనను ఏమీ చేయలేవని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తాను పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. తనను జైల్లో పెట్టినా.. మోదీకి

..మిగతా 2లో

కరోనాపై కేంద్రం హై అలర్ట్

కేంద్రం మార్గదర్శకాలు

ఎల్లుండి రాష్ట్రాలతో వీడియో కాన్ఫరెన్స్



న్యూఢిల్లీ, మార్చి 25: దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమవుతోంది. మరోవైపు ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి కలవరపెడుతోంది. ఈ క్రమంలో ఎలాంటి అత్యవసరపరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఆసుపత్రుల సంసిద్ధతను సమీక్షించేందుకు నిర్ణయించింది. అందుకోసం ఏప్రిల్ 10, 11 తేదీల్లో దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. కేసులు రోజురోజుకు పెరుగుతుండడంతో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే సోమవారం

..మిగతా 2లో

రాహుల్‌పై అనర్హత వేళ.. సుప్రీంలో కీలక పిటిషన్

న్యూఢిల్లీ, మార్చి 25: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేళ సుప్రీంకోర్టులో కీలక పిటిషన్ దాఖలైంది. దోషిగా తేలిన ఎంపీ, ఎమ్మెల్యేలను ఆటోమేటిక్గా అనర్హులుగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ సామాజిక కార్యకర్త అభా మురళీధరన్ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8(3) రాజ్యాంగ చెల్లుబాటును ప్రశ్నిస్తూ ఈ పిటిషన్

..మిగతా 2లో

2017లో టీడీపీ చేసిన తప్పే ఇప్పుడు వైసీపీ చేస్తోంది

బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు

విశాఖపట్నం, మార్చి 25 (మనం న్యూస్): దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలనే వైసీపీ ప్రభుత్వ ఆలోచన రాజ్యాంగ విరుద్ధమని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ధ్వజమెత్తారు. ఇవన్నీ ఓటు బ్యాంక్ కోసం చేస్తున్న రాజకీయాలని.. ఇలాంటి రాజకీయ ప్రయత్నాలను బీజేపీ వ్యతిరేకిస్తోందని అన్నారు. 2017లో టీడీపీ చేసిన తప్పే ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పార్టీలు కూటమి కట్టి.. నైతికత లేకుండా పోరాటాల పేరుతో రోడ్డెక్కుతున్నా యని విమర్శించారు. రాహుల్ గాంధీ దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై కోర్టు తీర్పును రాజకీయ పార్టీలు వక్రీకరిస్తున్నాయని విరుచుకుపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ఎప్పుడైనా ముప్పు వాటిల్లిందంటే.. అది కాంగ్రెస్ పార్టీ హయాంలోనేని ఆరోపణలు చేశారు

విద్యుత్ ఛార్జీల భారం ఉండబోదు

రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగింపు

రూ.10,135 కోట్ల విద్యుత్ రాయితీ

వెల్లడించిన ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి

2023-24 ఆర్థిక సంవత్సరానికి టారిఫ్ ప్రకటన



అమరావతి, మార్చి 25 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్ వినియోగదారులు గుడ్‌న్యూస్ చెప్పింది ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ). ఇప్పట్లో వినియోగదారులపై విద్యుత్ బిల్లుల భారం ఉండబోదని స్పష్టం చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ టారిఫ్ వివరాలను ప్రకటించారు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి. ఆ వివరాల ప్రకారం ఈ ఏడాది విద్యుత్ వినియోగదారులపై ఎలాంటి భారం ఉండబోదన్న మాట.. ఇక, ఈ సందర్భంగా జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఉచిత విద్యుత్, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల సబ్సిడీ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మరోవైపు.. నాయి బ్రాహ్మణులు, ఆక్వా రంగం విద్యుత్ రాయితీలను ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.. రాయితీల రూపంలో ఏపీ ప్రభుత్వం రూ.10,135 కోట్ల వరకు భరిస్తుందని వెల్లడించారు. అయితే, ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ అంశం మీద మాత్రమే ఛార్జీలు పెంచుతున్నామని క్లారిటీ ఇచ్చారు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి. కాగా, టారిఫ్‌ను దాదాపు స్థిరంగా ఉంచాలన్న పవన విద్యుత్ డెవలపర్ల అభ్యర్థనను తోసిపుచ్చుతూ,

'చైనాను అభినందిస్తున్నా..!' బైడెన్ వీడియో వైరల్

అటావా: అమెరికా, చైనాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఆయా అంశాలపై ఇరు దేశాలు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటాయి. అలాంటిది.. ఏకంగా అమెరికా అధ్యక్షుడే చైనాను ప్రశంసించడం గమనార్హం! అదీ.. కెనడా పార్లమెంటు వేదికగా. అయితే, కెనడాకు బదులుగా ఆయన చైనా అని పొరపాటుగా పలకడమే దీనికి కారణం. అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం జో బైడెన్ తొలిసారి కెనడాలో పర్యటిస్తున్నారు. ఈ

..మిగతా 2లో

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత భయానకంగా ఉందో కాగ్ చెప్పింది

మూలధన వ్యయం 9.21 శాతానికి తగ్గింది

ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలే... మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి, మార్చి 25 (మనం న్యూస్): ఏపీ ఆర్థిక పరిస్థితిపై టీడీపీ సీనియర్ నేత, మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత భయానకంగా ఉందో కాగ్ చెప్పిందని యనమల వెల్లడించారు. ఆదాయం, వ్యయం, అప్పు, అభివృద్ధిపై ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలేనని విమర్శించారు. ఏపీలో మూలధన వ్యయం 9.21 శాతానికి తగ్గిందని చెప్పారు. రెవెన్యూ రాబడి 28.53 శాతం పెరిగినా, సంక్షేమంపై ఖర్చు అంతంత మాత్రమేనని వివరించారు. కొత్త అప్పుల్లో 80 శాతం పాత అప్పులు తీర్చేందుకే సరిపోతుందని యనమల స్పష్టం చేశారు.

ఏపీలో మరో మూడు రోజులు వర్షాలు

అమరావతి, మార్చి 25 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.. ద్రోణి బీహార్ నుండి దక్షిణ అంతర్గత కర్ణాటక మీదుగా జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, విదర్భ, తెలంగాణ, ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్లు ఎత్తులో కొనసాగుతున్నది. మరోవైపు రాయలసీమ, పరిసర ప్రాంతాలలో ఉన్న ఉపరితల అవర్తనం సగటు సముద్ర

శ్రీశైలంలో మహా కుంభాభిషేకం

ప్రధాని, సీఎంకు ఆహ్వానాలు..!

మంచిమాట

చదువు చేదుగా ఉంటుంది. కానీ అది ఇచ్చే ఫలాలు ఎప్పుడూ తియ్యగా ఉంటాయి.

శుభోదయం

మోదీ ఇంటిపేరుపై ఖుష్బూ చేసిన పాత ట్వీట్ వైరల్

'పరువు నష్టం కేసు వేస్తారా?'

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రధాని మోదీ ఇంటి పేరును ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలకు గానూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించడంతో లోక్‌సభ సెక్రెటేరియట్ ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సినీ నటి, బీజేపీ నాయకురాలు, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలుఖుష్బూ సుందర్ గతంలో ప్రధాని మోదీ ఇంటి పేరుపై చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. 2018 సంవత్సరంలో ఖుష్బూ కాంగ్రెస్‌లో ఉన్న సమయంలో మోదీ ఇంటిపేరు అవినీతిని సూచిస్తోందంటూ ఓ ట్వీట్ పెట్టారు. 'ఇక్కడ మోదీ.. అక్కడ మోదీ.. ఎక్కడ చూసినా మోదీనే.. అసలేంటి ఇది?? ప్రతి మోదీ వెనుక భ్రష్టాచార్ (అవినీతి) అనే ఇంటి పేరు పెట్టాలి. మోదీ అంటేనే అవినీతి. మోదీ పేరును అవినీతిగా మార్చేద్దాం. అదే సరిగ్గా సరిపోతుంది. నీరవ్, లలిత్, నమో = అవినీతి' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఎంపీ దిగ్విజయ్ సింగ్ సహా పలువురు కాంగ్రెస్ నేతలు ఖుష్బూ ట్వీట్ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ.. బీజేపీపై మండిపడుతున్నారు. ఖుష్బూపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నిస్తున్నారు. 'మోదీ జీ.. 'మోదీ' ఇంటి పేరును అవినీతిగా పేర్కొన్న సుంద్ర పరువు నష్టం కేసు వేస్తారా..? ప్రస్తుతం ఆమె బీజేపీ సభ్యురాలిగా ఉన్నారు' అంటూ దిగ్విజయ్ సింగ్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ సభ్యురాలిగా ఉన్న ఖుష్బూ 2020 అక్టోబర్‌లో బీజేపీలోకి చేరారు

..మిగతా 2లో

నేడు ఎల్వీఎం3-ఎం3 రాకెట్ ప్రయోగం

కౌంట్ డౌన్ ప్రారంభం

సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో ఇస్రో చైర్మన్ పూజలు

అమరావతి, మార్చి 25 (మనం న్యూస్): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రాకెట్ ప్రయోగాల్లో ఎంతో పురోగతి సాధించింది. గత కొన్నేళ్లుగా వాణిజ్య ప్రాతిపదికన విదేశీ ఉపగ్రహాలను కూడా రోదసిలోకి తీసుకెళుతోంది. తాజాగా ఇస్రో మరో వాణిజ్య రాకెట్ ప్రయోగానికి సన్నద్ధమవుతోంది. రేపు (మార్చి 26) ఉదయం 9 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఎల్వీఎం3-ఎం3

శ్రీశైలంలో మహా కుంభాభిషేకం

శ్రీశైలం, మార్చి 25 (మనం న్యూస్): ప్రఖ్యాత శైవ క్షేత్రాలలో ఒకటైన శ్రీశైలంలో మహా కుంభాభిషేకం నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు.. శ్రీశైలంలో మే 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పాల్గొనే అవకాశం ఉంది.. ఇప్పటికే సీఎం జగన్‌కు ఆహ్వానం అందగా.. ప్రధాని మోడీని ఆహ్వానించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.. ఇక, మహా కుంభాభిషేకంలో భాగంగా శివాజీ గోపురం కలిశా ప్రతిష్టాపన చేయనుంది దేవస్థానం.. మహా కుంభాభిషేక సమయంలోనే పంచమఠ లింగాల ప్రతిష్టాపన చేయనున్నట్టు శ్రీశైల జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్ధరామ శివాచార్య స్వామీజీ వెల్లడించారు. వీర శైవ ఆగమ శాస్త్రం, బ్రాహ్మణ ఆగమ శాస్త్రం ప్రకారం కలశ ప్రతిష్ట పనులు నిర్వహించాలన్నారు.. బ్రాహ్మణ, వీరశైవులకు సమాన అవకాశం ఇవ్వాలని ఈవోని కోరుతున్నాం అన్నా జగద్గురు పీఠాధిపతి.. ఇక, మహా కుంభాభిషేకానికి సీఎం జగన్‌ను ఆహ్వానించాం.. ప్రధాని మోడీని ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నాం అన్నారు శ్రీశైల జగద్గురు పీఠాధిపతి. కాగా, దేశంలోనే ప్రఖ్యాత శైవ క్షేత్రాలలో శ్రీశైలంలో ఒకటి.. నల్లమల ఫారెస్టో కృష్ణానది ఒడ్డున.. శ్రీశైలం డ్యామ్ పరిసరాల్లో ఈ ఆలయం ఉంది.. శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రంగా గుర్తింపు పొందింది.

అంతేకాదు.. ద్వాదశ జ్యోతిర్లింగాలలో శ్రీశైలం రెండవది కావడం విశేషం.. అలాగే అష్టాదశ శక్తి పీఠాలలో ఆరోది కూడా శ్రీశైలమే దీంతోపాటు దశ భాస్కర క్షేత్రాల్లో ఆరోది. అందుకే శ్రీశైలాన్ని శ్రీగిరి, సిరిగిరి అని భక్తులు పిలుస్తుంటారు. శ్రీశైలం అంటే సంపద్వంతమైన పర్వతమని పండితులు పేర్కొన్నారు.. ఇక, ఈ క్షేత్రంలో మే 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు.

ఏపీలో మరో మూడు రోజులు వర్షాలు

మొదటిపేజీ తరువాయి)

మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో బలహీన పడింది. వీటి ప్రభావంతో రాబోవు మూడు రోజుల పాటు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఉత్తర కోస్తా, ఆంధ్రప్రదేశ్, యానాంలో ఈ రోజు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశంఉందని.. బలమైన గాలులు గంటకు 30 -40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది.. ఇక, రేపు, ఎల్లుండి తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశంఉంది.. బలమైన గాలులు గంటకు 30 -40 కి మీ వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇక, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే.. ఈరోజు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశంఉంది. బలమైన గాలులు (గంటకు 30 -40 కి మీ వేగం తో)వీచే అవకాశం ఉంది. అదే రేపు, ఎల్లుండి తేలిక పాటి వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది పేర్కొంది వాతావరణశాఖ.. మరోవైపు రాయలసీమలో ఈరోజు మరియు రేపు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశంఉంది.. బలమైన గాలులు (గంటకు 30 -40 కి మీ వేగంతో వీచే అవకాశం ఉంది.. ఇక, ఎల్లుండి తేలికపాటి వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.

మోదీ ఇంటిపేరుపై ఖుష్బూ చేసిన పాత ట్వీట్ వైరల్

(మొదటిపేజీ తరువాయి)

'మోదీ' పేరుతో ఆమె చేసిన పాత ట్వీట్ ఈరోజు వైరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీపై సర్వత్రా దాడిని ప్రారంభించిన బీజేపీ నాయకురాలు ఖుష్బూ స్పందించారు. ప్రతిపక్ష పార్టీ ఎంత నిరాశకు లోనవుతోందో దీనివల్ల బయటపడిందని ఆమె అన్నారు.వారు (కాంగ్రెస్ పార్టీ) ఎంత నిరాశలో ఉన్నారో చూపడమే కాకుండా, వారు లేవనెత్తుతున్న సమస్యపై వారి అజ్ఞానాన్ని ఇది బహిర్గతం చేస్తుంది అని ఆమె అన్నారు. మోడీ ఇంటిపేరును దొంగలుతో సమానం చేయడంపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అనర్హత వేటు వేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఖుష్బూ పాత ట్వీట్ను ఎంచుకుంది. కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ సింగ్ శనివారం ఉదయం ట్విట్టర్ పోస్ట్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీని 'మీ శిష్యులలో ఒకరైనా ఖుష్బు సుంద్ర కూడా పరువు నష్టం కేసు పెట్టేలా చేస్తారా' అని ప్రశ్నించారు.

తాను తన టైమ్‌లైన్‌లోని ఏ ట్వీట్లను ఎప్పుడూ తొలగించలేదు, ఇప్పుడు అలా చేయనని ఖుష్బూ సుందర్ చెప్పారు. కాంగ్రెస్ నేతలు నన్ను ఎంచుకుని ఏం చేయాలని చూస్తున్నారు? నన్ను రాహుల్ గాంధీతో సమానం చేస్తున్నారా అని ఆమె ప్రశ్నించారు. తాను అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని.. కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్తవ్యాన్ని మాత్రమే నిర్వహించానని ఖుష్బూ చెప్పుకొచ్చారు. 'మోదీ' ఇంటిపేరును అవమానించడంలో తప్పు కనిపించలేదా అని ఆమెను ప్రశ్నించగా.. 'రాహుల్ గాంధీ మోదీలందరినీ దొంగలు అని పిలిచే స్థాయికి దిగజారారు, నేను 'అవినీతి' అనే పదాన్ని మాత్రమే ఉపయోగించానన్నారు.

వారికి దమ్ము ఉంటే తనపై కేసు పెట్టాలని, వారిని చట్టపరంగా ఎదుర్కొంటానని కాంగ్రెస్ నేతలను సవాలు చేస్తున్నానన్నారు. అధికార బీజేపీ తీసుకున్న సానుకూల చర్యలను ఆమె ప్రశంసించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ నచ్చలేదని ఖుష్బూ సుందర్ ఎత్తి చూపారు. ట్రిపుల్ తలాక్ అయినా, ఆర్టికల్ 370 రద్దు అయినా, కొత్త విద్యా విధానం (ఎన్ఈపీ) ప్రారంభించినా ప్రశంసలు కురిపిస్తూ ట్వీట్ చేసినప్పుడు కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసిందని ఆమె అన్నారు.

నిరుద్యోగ మార్చ్.. మోదీ ఇంటి ముందు చేయాలి

ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి..

అసమర్థ ప్రధాని నరేంద్ర మోదీ

మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): బీజేపీ నిరుద్యోగ మార్చ్‌పై రాష్ట్ర మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరుద్యోగ మార్చ్ చేయాల్సింది తెలంగాణలో కాదు.. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు చేయాలని రాష్ట్ర బీజేపీ నేతలకు కేటీఆర్ సూచించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని యువత, నిరుద్యోగులకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేటలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రగతి నివేదన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీ నేతలు నిరుద్యోగుల కోసం ధర్నాలు చేస్తున్నారు. 2014 ఎన్నికల సమయంలో మోదీ.. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిండు. ఆ మాట ప్రకారం ఈ 9 ఏండ్లలో 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. సిగ్గు లేకుండా ధర్నా చేస్తున్నా.. బీజేపీ నాయకుల్లారా.. కనీసం 18 లక్షల ఉద్యోగాలు ఇచ్చిండా.. నిరుద్యోగ మార్చ్.. ఇక్కడ కాదు.. ఢిల్లీలోని నరేంద్ర మోదీ ఇంటి ముందు చేయాలి అని కేటీఆర్ సూచించారు.

రైతుల ఆదాయం డబుల్ చేస్తనని చెప్పాడు. కానీ రైతుల కష్టాలు డబుల్ అయ్యాయి. నల్లధనం ఎక్కడ అని అడిగితే తెల్లముఖం వేస్తున్నాడు. దేశంలో ఎవరైనా అసమర్థత ప్రధాని ఉన్నారంటే.. అతను మోదీనే. మీ నరేంద్ర మోదీ ప్రభుత్వంలో 16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా లేవా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం రంగ సంస్థలు అమ్ముతూ.. లక్షల ఉద్యోగాలకు పాతర వేస్తలేరా..? అని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు గండి కొడుతూ.. మా తమ్ముళ్ల నోట్లో మట్టి కొడుతూ.. మీరు నిరుద్యోగ మార్చ్ చేస్తే నమ్మేందుకు ఈ తెలంగాణ ఎడ్డి తెలంగాణ, గుడ్డి తెలంగాణ అని అనుకుంటున్నారా..? ఇది హుషారైన తెలంగాణ.. కేసీఆర్ నాయకత్వంలో నడుస్తున్న తెలంగాణ. మీ చిల్లర మల్లర మాటలకు పడిపోయే తెలంగాణ కాదు. ఎవరు ఏందో మాకు తెలుసు అని కేటీఆర్ తెలిపారు.

బాధ్యులను విడిచిపెట్టే ప్రసక్తే లేదు..

మీ కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి ప్రభుత్వ కొలువుల్లో 95 శాతం రిజర్వేషన్లు స్థానికులకు తీసుకొచ్చిన కేసీఆర్ మాకు అండగా ఉన్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేపర్ లీకేజీ అయింది వాస్తవమే. వెంటనే ఆయా పరీక్షలను రద్దు చేశాం. జరిగిన నష్టానికి బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.అదొక ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగబద్ధ సంస్థ. కేవలం నిధులు, కార్యదర్శి రూపంలోనే ప్రభుత్వం సహకారం ఉంటుంది. ఇంత ఇంగితజ్ఞానం లేని వారు మన ప్రతిపక్షంలో ఉండటమనేది దురదృష్టకరం అని కేటీఆర్ విమర్శించారు.

వారి ఉచ్చులో చిక్కుకోకండి..

రాష్ట్ర వ్యాప్తంగా ఉండే తమ్ముళ్లకు, చెల్లెళ్లకు విజ్ఞప్తి చేస్తున్నా.. వాళ్లందరి కంటే ముఖ్యమంత్రికి, మాకు మీపై ప్రేమ ఉన్నది కాబట్టే తప్పులు జరగొద్దన్న ఉద్దేశంతో పరీక్షలను రద్దు చేశాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదు. జరిగిన లోటుపాట్లను సవరించుకుని బ్రహ్మాండంగా ముందుకు పోతాం. జరిగిన నష్టానికి అందరం చింతిస్తున్నాం. దయచేసి ఈ చిల్లరగాళ్లు పన్నిన ఉచ్చులో చిక్కుకోకండి. వాళ్ల కుట్ర మాకు తెలుసు. ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చిన నాడే ఇదే బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నోటిఫికేషన్లు ఇచ్చి యువతను మాకు దగ్గర కాకుండా కుట్ర చేస్తున్నారని మాట్లాడారు.

మోదీ కళ్లల్లో నాకు భయం కన్పించింది

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నలు వేస్తూనే ఉంటానని తెలిపారు.

క్షమాపణలు చెప్పే కుటుంబం కాదు..

''మన దేశ ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని నేను చాలా సార్లు చెప్పాను. అందుకు ఉదాహరణలు ఇప్పుడు మనం చూస్తున్నాం. అదానీ వ్యవహారంపై ప్రశ్నించినందుకు నాకేం జరిగిందో ప్రజలంతా చూశారు. సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. నా ప్రసంగాన్ని తొలగించారు. బ్రిటన్లో నేను అనని మాటలను అన్నట్లు చూపించారు. సాక్షాత్తు కేంద్రమంత్రే పార్లమెంట్లో అసత్యాలు వల్లించారు. ఇప్పుడు నాపై అనర్హత వేటు వేశారు. అయినా నేను ప్రశ్నించడం ఆపను. ఈ దేశం నాకు ప్రేమ, ఆప్యాయత అన్నీ ఇచ్చింది. అందుకే ఈ దేశ ప్రజల కోసం నేనేమైనా చేయడానికి వెనుకాడను. నిజం మాట్లాడటం తప్ప నాకు మరో మార్గం లేదు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వెనకడుగు వేసేదే లేదు. నా పేరు సావర్కర్ కాదు.. గాంధీ..! క్షమాపణలు చెప్పే కుటుంబం కాదు నాది'' అని రాహుల్ స్పష్టం చేశారు.

అదానీకి మోదీ మద్దతు ఎందుకు..?

''అదానీ వ్యవహారంపై నేను స్పీకర్‌కు అన్ని ఆధారాలతో రెండు లేఖలు రాశాను. అయినా సమాధానం రాలేదు. దీని గురించి స్పీకర్ ఛాంబర్కు వెళ్లి మరీ అడిగాను. ఆయన ఓ నవ్వు నవ్వి.. తానేం చేయలేనని చెప్పి.. ఛాయ్కి ఆహ్వానించారు. అదానీ, మోదీకి చాలా ఏళ్లుగా స్నేహబంధం ఉంది. గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పటి నుంచే వారి మధ్య విడదీయరాని సంబంధాలున్నాయి. అదానీ డొల్ల కంపెనీల్లో రూ.20వేల కోట్లు పెట్టుబడి పెట్టిందెవరు? అందులో కొన్ని రక్షణ రంగానికి చెందినవి కూడా ఉన్నాయి. వాటిపై రక్షణ శాఖ ఎందుకు అభ్యంతరం చెప్పలేదు. అత్యంత అవినీతి వ్యక్తికి ప్రధాని ఎందుకు మద్దతుగా నిలుస్తున్నారు. దీనికి మోదీ సమాధానం చెపాల్సిందే. అదానీ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు భాజపా అనర్హత పేరుతో నాటకాలాడుతోంది'' అని రాహుల్ దుయ్యబట్టారు.

మోదీ కళ్లల్లో భయం చూశా..

''ఈ రోజు దేశమంటే అదానీ.. అదానీ అంటే దేశంలా తయారుచేశారు. అదానీపై నా ప్రసంగాన్ని చూసి మోదీ ఆ రోజు భయపడ్డారు. ఆయన కళ్లల్లో ఆ భయాన్ని చూశాను. తర్వాత నేను లోక్సభలో మరోసారి ప్రసంగిస్తే ఇంకెన్ని నిజాలు బయటపెడుతానేమో అని ఆందోళన చెందారు. అందుకే ఇలాంటి కుట్రలకు పాల్పడ్డారు. ఓబీసీ అని, దేశ వ్యతిరేకి అంటూ అసలు అంశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు'' అని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం దేశంలో ప్రతిపక్షాలకు వ్యవస్థల మద్దతు లేదని రాహుల్ అన్నారు. కేవలం ప్రజల మద్దతుతోనే విపక్షాలు పోరాటం చేస్తున్నాయన్నారు. అనర్హత విషయంలో తనకు అండగా నిలిచిన విపక్షాలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మోదీ ఇంటిపేరుపై వ్యాఖ్యల కేసులో జైలు శిక్ష గురించి విలేకరులు రాహుల్ను ప్రశ్నించగా.. సమాధానం చెప్పేందుకు ఆయన నిరాకరించారు. న్యాయపరమైన విషయాలు చాలా సున్నితమైనవని, వాటిపై తాను స్పందించాలనుకోవడం లేదంటూ సమాధానం దాటవేశారు.

5జీలో జియో దూకుడు..

న్యూఢిల్లీ, మార్చి 25: టెలికం రంగంలో సత్తా చాటుతూ వస్తున్న రిలయన్స్ జియో.. ఇప్పుడు 5జీ నెట్వర్క్‌లోనూ దూకుడు చూపిస్తోంది.. 5జీ నెట్వర్క్‌ని విస్తరించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది టవర్లను ఏర్పాటు చేయనున్న ప్లాన్‌లో జియో ఉంది.. మార్చి 21న భారతదేశంలోని 41 కొత్త నగరాల్లో తన హై స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్ జియో ట్రూ 5జీ సేవలను ప్రారంభించింది జియో.. ఇక, అక్కడ నుంచి క్రమంగా సిటీలు, టౌన్లకు విస్తరిస్తూ వస్తుంది.. అత్యంత వేగవంతమైన మరియు విశాలమైన 5ఏ నెట్వర్క్ను ఏర్పాటు చేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సుమారు లక్ష టెలికాం టవర్లను ఏర్పాటు చేసింది. ఈ విషయంలో జియో.. ఎయిర్టెల్ను వెనక్కి నెట్టింది. దేశంలో 5ఏ టెలికాం టవర్లను ఏర్పాటు చేయడంలో భారతీ ఎయిర్టెల్ రెండవ స్థానంలో ఉంది. టెలికాం డిపార్ట్మెంట్ నుండి వచ్చిన తాజా డేటా ప్రకారం, టెలికాం టవర్ల ఏర్పాటులో రెండవ స్థానంలో ఉన్న కంపెనీ ఎయిర్టెల్ కంటే జియో దాదాపు ఐదు రెట్లు ముందు ఉన్నట్టు పేర్కొంది. భారతి ఎయిర్టెల్ మొత్తం 22,219 బీటీఎస్లను ఇన్స్టాల్ చేసింది. గురువారం నాటికి, జియో ప్రతి బేస్ స్టేషన్కు మూడు సెల్ యూనిట్లను కలిగి ఉండగా, ఎయిర్టెల్ రెండు సెల్ యూనిట్లను కలిగి ఉంది. ఎక్కువ టవర్లు మరియు సెల్ యూనిట్లు ఉన్నందున, ఇంటర్నెట్ వేగం ఎక్కువగా ఉంటుంది.. ఇక, ఫిబ్రవరి 28న విడుదల చేసిన నివేదిక ప్రకారం, జియో యొక్క ఇంటర్నెట్ యొక్క గరిష్ట వేగం సెకనుకు 506 మెగాబైట్లు (ఎంబీ)తో అగ్రస్థానంలో ఉండగా.. ఎయిర్టెల్ 268 ఎంబీ వేగంతో రెండవ స్థానంలో నిలిచింది. అంతకుముందు, మార్చి 21న రిలయన్స్ జియో తన హై స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్ జియో ట్రూ 5ఏని భారతదేశంలోని 41 కొత్త నగరాల్లో విడుదల చేసింది. ఈ కొత్త నగరాల చేరిక తర్వాత, జియో ట్రూ 5ఏ నెట్వర్క్ ఇప్పుడు దేశంలోని 406 నగరాలకు చేరుకుంది. దేశంలోని 400 కంటే ఎక్కువ నగరాల్లో 5ఏ నెట్వర్క్ను ప్రారంభించిన మొదటి కంపెనీగా నిలిచింది జియో. ఈ విషయంలో మిగతా టెలికాం కంపెనీలు చాలా వెనుకబడి ఉన్నాయని కంపెనీ పేర్కొంది.

బెంగళూరులో కొత్త మెట్రో లైన్‌ను ప్రారంభించిన ప్రధాని

బెంగళూరు, మార్చి 25: కర్ణాటక రాజధాని నగరం బెంగళూరులో కొత్త మెట్రో లైన్ను ప్రధాని మోదీ ప్రారంభించారు. రూ.4,249 కోట్ల వ్యయంతో నిర్మించిన 13.71 కి.మీ మేరకు వైట్‌ఫీల్డ్ (కడుగోడి) నుంచి కృష్ణరాజపురం మెట్రో లైన్ను 12 స్టేషన్లతో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రధాని మోదీ మెట్రోలో ప్రయాణించి, బెంగళూరు మెట్రో రైలు సిబ్బంది, మెట్రో నిర్మాణ కార్మికులు, విద్యార్థులతో సహా వివిధ వర్గాల ప్రజలతో సంభాషించారు. ప్రధానమంత్రి టికెట్ కౌంటర్ వరకు నడిచి, ఆపై మెట్రో రైలు ఎక్కేందుకు సాధారణ ప్రయాణీకుడిలాగానే ప్రవేశ ద్వారం గుండా వెళ్లారు. ఆయన వెంట కర్ణాటక గవర్నర్ థావర్చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తదితరులు ఉన్నారు.

ఈ సెక్షన్ బైయప్పనహళ్లి నుంచి వైట్‌ఫీల్డ్ స్టేషన్ వరకు పనిచేసే తూర్పు-పశ్చిమ కారిడార్ (పర్పుల్ లైన్)కి తూర్పు పొడిగింపు అని అధికారులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న 15.81 కి.మీ పొడిగింపులో కేఆర్ పురం నుండి వైట్ఫీల్ వరకు 13.71 కి.మీ సెక్షన్ను శనివారం ప్రారంభించారు. ఈ మార్గంలో ప్రయాణ సమయాన్ని 40 శాతం తగ్గించి, రహదారి ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. బెంగళూరు మెట్రో కొత్త లైన్ టెక్ పార్కులు, ఎగుమతి ప్రమోషన్ ఇండస్ట్రియల్ ఏరియాలు, మాల్స్, హాస్పిటల్స్, అనేక ఫార్చ్యూన్ 500 కంపెనీలలో పనిచేస్తున్న ఐదు లక్షల నుంచి ఆరు లక్షల మంది బెంగళూరు ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుంది.బీఈఎంఎల్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేయబడిన ఆరు కోచ్ల ఐదు రైళ్లను ఈ మార్గంలో నడుపుతామని, మరిన్ని రైళ్లను బ్యాకప్గా ఉంచుతామని అధికారులు తెలిపారు.

రాహుల్‌పై అనర్హత వేళ.. సుప్రీంలో కీలక పిటిషన్

(మొదటిపేజీ తరువాయి)

వేశారు.ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8(3) కింద.. దోషిగా తేలిన ప్రజాప్రతినిధిని ఆటోమేటిక్‌గా అనర్హుడిగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషనర్ ఆరోపించారు. సంబంధిత సభ్యునిపై ఉన్న నేరాల స్వభావం, తీవ్రతతో సంబంధం లేకుండానే ఆయనపై అనర్హతను అమలు చేయడం రాజ్యాంగంలోని 14వ అధికరణను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమైన 'ఆటోమేటిక్' అనర్హత పై తగిన ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. రాహుల్‌పై అనర్హత వేటు పడిన మరుసటి రోజే సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ దాఖలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు దోషిగా తేలిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేసే ముందు మూడు నెలల సమయం ఇచ్చేవారు. ఆలోపు పై కోర్టులలో అప్పీలు చేసుకోవచ్చు. న్యాయపరమైన అవకాశాలన్నీ వినియోగించుకునే వరకు వారిపై వేటు పడేది కాదు. అయితే ఈ నిబంధనపై గతంలో సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. న్యాయస్థానం దాన్ని కొట్టేసింది. ప్రజాప్రతినిధులు దోషులుగా తేలిన వెంటనే అనర్హులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టం – 1951లో సవరణలు చేశారు. ఆ సవరణల ప్రకారమే తాజాగా రాహుల్‌పై అనర్హత వేటు పడింది.

'చైనాను అభినందిస్తున్నా..!'

(మొదటిపేజీ తరువాయి)

క్రమంలోనే కెనడా పార్లమెంట్‌ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఇందులో భాగంగా కెనడా వలస విధానాలపై మాట్లాడుతూ.. పొరపాటున చైనాను మెచ్చుకున్నారు. 'వలసల విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తున్నందుకు.. చైనాను అభినందిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. వెంటనే, జరిగిన పొరపాటుకు నాలుక కర్చుకున్న బైడెన్.. 'క్షమించండి.. కెనడాను అభినందిస్తున్నా' అని అన్నారు. దీంతో పార్లమెంటు సభ్యులు ఒక్కసారిగా నవ్వారు. తన పొరపాటును సరిదిద్దుకుని.. 'చైనా గురించి నేనేం ఆలోచిస్తున్నానో మీరు చెప్పగలరు. ఇంకా ఈ విషయంలో వెళ్లదల్చుకోలేదు' అంటూ బైడెన్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. దక్షిణ అమెరికా దేశాల నుంచి ఏటా 15 వేల మంది వలసదారులను అనుమతించేందుకు కెనడా ఇటీవల ముందుకొచ్చింది. ఈ విషయంలో కెనడాను ప్రశంసించే క్రమంలో ఈ పొరపాటు దొర్లింది. అయితే, 'అమెరికాకు ఎంత ఇబ్బందికర పరిస్థితి ఇది' అని బైడెన్ వ్యాఖ్యపై డొనాల్డ్ ట్రంప్ తనయుడు ఎరిక్ ట్రంప్ స్పందించారు. ఆయన మనస్సులో చైనా ఉందంటూ అమెరికా చట్టసభ్యుడు బైరాన్ డొనాల్డ్స్ ట్వీట్ చేశాడు. అంతకుముందు జోబైడెన్, కెనడా అధ్యక్షుడు జస్టిన్ ట్రూడో కలిసి.. 'అంతర్జాతీయ వ్యవస్థకు చైనా ఓ దీర్ఘకాలిక సవాలుగా మారింది' అని ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు

ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే... వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల

హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): మోదీ అనే ఇంటిపేరుపై వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించగా, పార్లమెంటు ఆయనపై అనర్హత వేటు వేయడం తెలిసిందే. దీనిపై వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే అని పేర్కొన్నారు. విపక్షాల గొంతు నొక్కడం, కక్ష సాధింపు చర్యలకు దిగడం ప్రజాస్వామ్యంలో తగదని హితవు పలికారు. వాదనలు వినిపించేందుకు రాహుల్ గాంధీకి 30 రోజుల సమయం ఉన్నప్పటికీ, లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం నిరంకుశ చర్య అని షర్మిల విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అధికారపక్షం ఎంత ముఖ్యమో, ప్రతిపక్షం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. బీజేపీ చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చేలా ఉన్నాయని, ప్రతిపక్షాలపై అణచివేత తగదని వివరించారు.

కరోనాపై కేంద్రం హై అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాలతో కేంద్ర ఆరోగ్య శాఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకలో భారీగా కేసులు వెలుగు చూస్తున్నాయి. దీంతో రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది.ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ, ఐసీఎంఆర్ సంయుక్తంగా అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేశాయి. వైద్య సామాగ్రి, ఆక్సిజన్, ఔషధాల లభ్యతను అంచనా వేసేందుకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు ఈ డ్రిల్స్‌లో పాల్గొనాలని పేర్కొన్నాయి. ఈ మాక్ డ్రిల్స్‌కు సంబంధించిన అన్ని వివరాలు మార్చి 27న జరిగే వర్చువల్ సమావేశం ద్వారా రాష్ట్రాలకు వివరించనున్నట్లు తెలిపాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా పరీక్షల సంఖ్య భారీగా పడిపోయిందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం చూసుకుంటే చాలా తక్కువగా ఉందని ఆ మార్గదర్శకాల్లో కేంద్రం పేర్కొంది. అన్ని రాష్ట్రాల్లో పరీక్షల సంఖ్యను పెంచాలని, కొవిడ్ హాట్‌స్పాట్లను గుర్తించి, వైరస్‌ను కట్టడి చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. దీనిని ప్రస్తావిస్తూ.. 'కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరి మధ్య నుంచి ఈ పరిస్థితి కనిపిస్తోంది' అని ఆ మార్గదర్శకాల్లో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తమిళనాడులో క్రియాశీలక కేసులు ఎక్కువగా కనిపిస్తున్నట్లు చెప్పారు. వ్యాక్సినేషన్ వల్ల ఆసుపత్రిలో చేరికలు, మరణాలు స్వల్పంగానే ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో కేసులు పెరుగుదలను అరికట్టేందుకు అప్రమత్తతతో ఉండటం అవసరమన్నారు. ఈ కొవిడ్,ఇన్‌ఫ్లుయెంజా దాదాపు ఒకే లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. రద్దీ ప్రాంతాలకు దూరంగా ఉండడం, మాస్కులు ధరించడం, గాలివెలుతురు సరిగా ఉండేలా చూసుకోవడం వంటి చర్యల ద్వారా వీటి వ్యాప్తిని నిరోధించవచ్చని చెప్పారు.

24 గంటల్లో 1590 కొత్త కేసులు

గడిచిన 24 గంటల కరోనా కేసుల సంఖ్యను శనివారం ఉదయం కేంద్రం వెల్లడించింది. కొత్తగా 1,590 కేసులు వెలుగుచూశాయని తెలిపింది. 146 రోజుల్లో ఇదే అత్యధికమని తెలిపింది. క్రియాశీలక కేసులు 8,601కు చేరాయి.

2017లో టీడీపీ చేసిన తప్పే ఇప్పుడు వైసీపీ చేస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

పరాజయాన్ని జీర్ణించుకోలేకే.. కాంగ్రెస్ పార్టీ నాయకులు దారుణమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. నోటి దురుసు, అహంకారంతో కాంగ్రెస్ పార్టీ 15 ఏళ్లుగా దూషణలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సామాజిక వర్గమంతా దొంగలు అనడం.. రాహుల్ అహంకారపూరిత వైఖరికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. అంతకుముందు.. ఈసారి తమకు అవకాశం ఇస్తే, సమస్యలను ప్రధాని మోడీకి చూపించి అభివృద్ధి చేస్తామని జీవీఎల్ ప్రకటించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక్క బీజేపీతోనే సాధ్యం అవుతుందన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతమని.. ఇక్కడి నుంచి పొట్టకూటి కోసం ప్రజలు వలస వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో గెలిచిన ఎంపీలు.. ఇక్కడి సమస్యలపై పార్లమెంట్లో గానీ, సంబంధిత మంత్రులు గానీ కలిసిన దాఖలాలు లేవన్నారు. అపారమైన వనరులు ఉన్నప్పటికీ.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఈ ప్రాంతం నుంచి పెద్దపెద్ద నాయకులు ఎన్నుకోబడినా.. ప్రయోజనం మాత్రం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోతున్నారని, ఇది దురదృష్టకరమని జీవీఎల్ పేర్కొన్నారు.

విద్యుత్ ఛార్జీల భారం ఉండబోదు

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ 11-20 సంవత్సరాల కాలానికి తక్కువ స్లాబ్‌లో టారిఫ్‌ను నిర్ణయించినట్టు వార్తలు వచ్చాయి.. ప్రాజెక్టుల ఇన్‌స్టాలేషన్, కమీషన్ తర్వాత మొదటి 10 సంవత్సరాలకు పవర్ పర్చేజింగ్ అగ్రిమెంట్ గడువు ముగిసిన తర్వాత, డెవలపర్లు తదుపరి 10 సంవత్సరాలకు యూనిట్‌కు రూ.3.43గా టారిఫ్‌ను నిర్ణయించాలని ఏపీఈఆర్సీకి ప్రాతినిధ్యాన్ని సమర్పించారు. డెవలపర్లు మొదటి 10 సంవత్సరాలకు యూనిట్కు రూ.3.50 పొందారు. టారిఫ్లో లోతైన స్లాష్‌ను ఊహించి, డెవలపర్లు ప్రాజెక్ట్ ఖర్చులను కొనసాగించడానికి టారిఫ్ను కొద్దిగా తగ్గించి, యూనిట్కు రూ.3.43గా నిర్వహించాలని ఏపీఈఆర్సీని అభ్యర్థించారు. ఇక, ఏపీఈఆర్సీ 11-20 సంవత్సరాల పదవీకాలం నుండి యూనిట్కు రూ.2.64గా టారిఫ్ను నిర్ణయించింది. ఈఆర్సీ ఆమోదించిన టారిఫ్ డెవలపర్లు కోరిన ధర కంటే దాదాపు 79 పైసలు తక్కువ మరియు ఇప్పటికే ఉన్న టారిఫ్ కంటే దాదాపు 0.86 పైసలు తక్కువ అన్నమాట.. ప్రారంభ దశలో గ్రీన్ పవర్ డెవలపర్లను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో మొదటి పదేళ్లపాటు అధిక టారిఫ్లను అనుమతించినట్లు ఏపీఈఆర్సీ స్పష్టం చేసింది. టెక్నాలజీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అంతిమంగా ప్రజలపై డిస్కమ్లపై భారం మోపలేమని కమిషన్ పేర్కొంది. తాజా సాంకేతికతలు పవర్ మిల్లుల నిర్వహణ వ్యయాలను భారీగా తగ్గించాయని, అందువల్ల అధిక టారిఫ్కు ఆమోదం తెలిపే ప్రసక్తే లేదని గతంలోనే కమిషన్ స్పష్టం చేసిన విషయం విదితమే.

నేడు ఎల్వీఎం3-ఎం3 రాకెట్ ప్రయోగం

(మొదటిపేజీ తరువాయి)

రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. షార్ లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ ప్రయోగం చేపట్టనున్నారు. బ్రిటన్ కు చెందిన వన్ వెబ్ సంస్థకు చెందిన ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఎల్వీఎం3-ఎం3 రాకెట్ ప్రయోగం మరికొన్ని గంటల్లో జరగనుండగా, షార్ కేంద్రంలో మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. కాగా, ఈ రాకెట్ ప్రయోగం నేపథ్యంలో, సంప్రదాయం ప్రకారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆయంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రయోగం విజయవంతం కావాలని ప్రార్థించినట్టు ఆయన తెలిపారు. రాకెట్ ప్రయోగ కౌంట్ డౌన్ సాఫీగా సాగుతోందని వివరించారు.

విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు

88,51,164 మందికి పరీక్షలు

1500 వైద్య బృందాల ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి దృష్టి లోపాలను నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలు రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప సంకల్పంతో జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబరపడుతున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తుండటంతో తీసుకున్న వారు మురిసిపోతున్నారు.కంటి చూపు సరిగ్గా కనిపించక ఇబ్బందులు పడుతున్న మాకు తమ దగ్గరికే వచ్చి కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి తమ జీవితాల్లో వెలుగు నింపుతున్న ముఖ్యమంత్రి సల్లగుండాలని తమ దీవెనలిస్తున్నారు. ఈ శిబిరాలకు వచ్చే ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మంచి కార్యక్రమం అని తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 15 వరకు కొనసాగించనున్నారు. సెలవు దినాల్లో మినహా సిబ్బంది స్థానికంగానే అందుబాటులో ఉంటూ పరీక్షలు త్వరగా పూర్తిచేసేలా చొరవ చూపుతున్నారు.

27న రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

తిరుమల, మార్చి 25, మనం న్యూస్: తిరుమల శ్రీవారి రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లకు సంబంధించిన ఏప్రిల్ నెల కోటాను మార్చి 27వ తేదీన ఉదయం 11 గంటలకు టిటిడి ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

ఎన్ఎంఎంఎస్‌లో పల్లమాల విద్యార్థుల ప్రతిభ

బి.ఎన్.కండిగ, మార్చి 25, మనం న్యూస్: గత ఫిబ్రవరి నెలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్ 2023) పరీక్షలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లమాల విద్యార్థులు ప్రతిభ చూపారు.పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న కిరణ్ తేజ, రూపశ్రీ , పవన్, చరణ్ తేజ ఉత్తమ మార్కులు సాధించి ఎంపికయ్యారు.. కిరణ్ తేజ ఓపెన్ కేటగిరీలో 25వ ర్యాంకు సాధించాడు. పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల తల్లి దండ్రులు మరియు ప్రధానోపాధ్యాయని గాయత్రి మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలతో అభినందించారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి పరీక్షకు విద్యార్థులను తీర్చిదిద్దడంలో కృషి చేసిన గైడ్ టీచర్లు రవిచంద్ర, చేమూరు రవి లను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషిచేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు గాయత్రి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వి కోట, మార్చి 25, మనం న్యూస్: మండల పరిధిలోని యాలకల్లు బండపల్లి సమీపంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు వివరాలు యాలకుల్లుబండపల్లికి చెందిన హరి (35) వీకోట నుండి స్వగ్రామానికి ద్విచక్రం వాహనంపై శుక్రవారం రాత్రి వెళుతుండగా ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలో మలుపు వద్ద అదుపుతప్పి ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొంది. ఈ సంఘటనలో వాహనాన్ని నడుపుతున్న హరి తీవ్రంగా గాయపడి ముళ్ళపదల్లో పడ్డాడు శనివారం వేకువజామున అటుగా వెళ్లిన రైతులు ఈ సంఘటనను గమనించి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు . వారు వచ్చి చూసేసరికే హరి మృతి చెందినట్లు వారు ధ్రువీకరించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కలరు ఈ మేరకు వీకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆచారం కోసం ఆలయం..!!

- జడ్పీటీసీ దంపతుల ఔదార్యం
- రూ.5 లక్షలకు పైగా వ్యయంతో కొత్త ఆలయం

కురబలకోట, మార్చి 25, మనం న్యూస్: క్రమంగా ఆచరించడాన్ని ఆచారంగా వ్యవహరిస్తారు. పెద్దలు మంచి ఆలోచనతో ప్రవేశపెట్టిందే ఆచారంగా చెబుతారు. బైసాని కుటుంబీకుల కుల దైవం భైరవేశ్వరుడు. ఇక్కడ ప్రతి ఏటా మొరుసు కాపు మహిళలు కొద్దేవర బొట్లు కార్యక్రమం నిర్వహించడం ఆచారం. కురబలకోట మండలం మద్దిరెడ్డిగారిపల్లెలో పూర్వికుల నుండి ఈ గుడి చిన్నగా ఉండేది. అదే ఊరికి చెందిన జడ్పీటీసీ దంపతులు బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి ఆ గుడి స్థానంలో రూ.5 లక్షలకుపైగా వ్యయంతో పెద్దగా గుడి కట్టించారు. వారి పూర్వికులు ఎప్పటికైనా పెద్ద గుడి కట్టించాలని ఆశించేవారు. అయితే కాలం కలసి రాక, మరో వైపు పరిస్థితులు అనుకూలించక వారి ఆశ నెరవేరలేదు. ఇన్నేళ్ల తర్వాత జడ్పీటీసీ దంపతుల ఔదార్యంతో కొత్త గుడి సాకారం అయ్యింది. పూర్వికుల కలను నెరవేర్చారు. పరిసర గ్రామాల వారికి కూడా ఇది ఎంతో సౌకర్యంగా ఉండడంతో వారు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ఇక్కడ మొరుసుకాపు మహిళలు కొద్దేవర బొట్లు కార్యక్రమం నిర్వహిస్తారు. ఇప్పటికీ మొరుసు కాపులున్న గ్రామాల్లో దీన్ని క్రమం తప్పకుండా పరిపాటిగా నిర్వహిస్తారు. దీనికి అనుకూలంగా ఈ గుడి నిర్మించారు. శనివారం ఉదయం దీన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆచారాన్ని గౌరవించి కొత్త ఆలయాన్ని నిర్మించిన జడ్పీటీసీ, దంతులను పలువురు అభినందిస్తున్నారు.

మహిళా సంఘాలతోనే సమస్యలు పరిష్కారం

- ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి



వి కోట, మార్చి 25, మనం న్యూస్: మహిళలు సంఘాలుగా ఏర్పడినప్పుడే తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని జిల్లా ఐద్వా కన్వీనర్ భువనేశ్వరి తెలిపారు. మండల కేంద్రమైన వీకోటలోని అంబేద్కర్ నగర్లో శనివారం వారి ఆధ్వర్యంలో మహిళ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత తో పాటు వారికి సమస్యలు కూడ అధికంగా పెరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలన్నారు. చిన్న పిల్లల పట్ల అత్యాచారాలు దాడులు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని ఎదుర్కొనేందుకు మహిళలందరూ ఏకమై సంఘాలుగా ఏర్పడి సమస్యలను ఎదుర్కొనేందుకు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఐద్వా లీడర్ జీవిత, సివటియ మండల కార్యదర్శి అనిత, సభ్యులు రాధమ్మ, సింధు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ఆధార్ పొంది పదేళ్ళు పూర్తయిన వారికి ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

- నవజాత శిశువుల జనన ధ్రువీకరణ పత్రాన్ని ఆధార్‌తో అనుసంధానం చేయాలి
- 27 నుండి 29 మార్చి వరకు అన్ని మండలాలలో ఆధార ప్రత్యేక క్యాంపులు
- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, మార్చి 25, మనం న్యూస్: ఆధార్ పొంది 10 సం. పూర్తయిన వారు ఏదేని ఋజువు పత్రాలతో ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని, వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి వారికి దీనిపై అవగాహన కల్పించాలని, నవజాత శిశువుల జనన ధ్రువీకరణ పత్రంను ఆధార్ అనుసంధానం చేయాలనీ, అన్ని ఆధార్ కేంద్రాలలో గ్రామ/వార్డు సచివాలయాలలో ఆధార్ సేవల నిర్ణీత రుసుముల పట్టిక ప్రదర్శించా లని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ రెండవ సమావేశం జిల్లా కలెక్టర్, చైర్మన్ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ అనుసంధానం కాకుండా మిగిలి పోయిన వారందరూ ఆధార్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఆధార్ పొంది 10 సం. పూర్తయిన వారు ఏదేని ఋజువు పత్రాలతో దగ్గర్లోని ఆధార్ కేంద్రాలకు వెళ్లి ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని, వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రజలకు దీనిపై మోటివేట్ చేయాలని అన్నారు. 5 సం. మరియు 15 సంవత్సరాలు దాటిన పిల్లలకు వేలి ముద్రలు అప్ డేషన్ కు, ఇంతవరకు ఆధార్ పొందని నవజాత శిశువుల జనన ధ్రువీకరణ పత్రాలను ఆధార్ కు అనుసంధానం చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. ఆధార్ నమోదుకు ప్రసవాలు జరిగే అన్ని ఆసుపత్రులలో నవజాత శిశువుల జాబితా సిద్ధం చేసి సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ సిడి పి ఓ లకు జనన ధృవీకరణ పత్రాలను అందించేలా చర్యలు చేపట్టాలని, సంబంధిత జనన మరణ రిజిస్టర్ అథారిటీ అధికారులు జారీ చేసిన జనన ధృవీకరణ పత్రాలను ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని తెలిపారు. ఆధార్ వివరాలకు సంబంధించి ఎవరైనా గమ్మీ వేలిముద్రల తో (మోసపూరిత వేలి ముద్రలు) మోసపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడునని, ఆధార్ నమోదు కేంద్రాల్లో పని చేయు సిబ్బంది అప్రమత్తతో మెలగాలని సూచించారు. ఆధార్ కార్డు అప్డేషన్ కొరకు ప్రజలు స్వయంగా ఆన్లైన్ లో అప్డేట్ చేసుకోవచ్చని, లేనిచో వారికి మండలంలో అందుబాటులో ఉండే ఆధార్ కేంద్రం ను సందర్శించి గుర్తింపు రుజువులు సమర్పించి రూ.50/- చెల్లించి డాక్యుమెంట్ అప్ డేట్ చేసుకోవాలని కోరారు. బయోమెట్రిక్ అప్డేషన్ కొరకు 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని నిర్ణీత రుసుములు పట్టిక మేరకు చెల్లించి అప్డేట్ చేసుకోవచ్చని తెలిపారు. లెప్రసీ వ్యాధి గ్రస్తులు, వివిన్న ప్రతిభావంతులకు, ఆధార్ కేంద్రాలకు రాలేని వారికి ప్రభుత్వ పథకాలు అందేలా ఆధార్ కార్డు కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని ఆధార్ కేంద్రాలలో, గ్రామ/వార్డు సచివాలయాలలో ఆధార్ సేవల కొరకు నిర్ణీత రుసుముల పట్టిక ప్రదర్శించాలని అన్నారు.

27 నుండి 29 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులో ఏర్పాటు ప్రతి మండలాలలో ఉంటుందని ప్రజలు సరియైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించి వారి ఆధార్ అప్డేషన్ లేదా నమోదు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి మండలంలో ఆధార్ మానిటరింగ్ కమిటీల ఏర్పాటు వాటి పనితీరు మెరుగ్గా ఉండాలని అన్నారు. ఆధార్ సేవలకు సంబంధించిన సందేహాల నివృత్తి, సహాయం కొరకు టోల్ ఫ్రీ నెం.1947 కు కాల్ చేసి సమాచారం పొందవచ్చునని తెలిపారు. అనంతరం ఆధార్ యుఐడిఏఐ గోడపత్రికను అధికారులతో కలసి విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, యుఐడిఏఐ ప్రతినిధి అసిస్టెంట్ మేనేజర్ సుశీల్, సెక్షన్ ఆఫీసర్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్ శ్రవణ్, పి.డి. డి.ఆర్.డి.ఎ జ్యోతి, డి.ఈ.ఓ. శేఖర్, పి.డి.డ్వామా శ్రీనివాస ప్రసాద్, ఎల్.డి.ఎం సుభాష్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, జిల్లా ఇన్చార్జి అధికారి గ్రామ వార్డు సచివాలయం సుశీల దేవి, గూడూరు డిఎల్ డిఓ వాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా విజయభారతి హైస్కూల్ 31వ వార్షికోత్సవ వేడుకలు

- కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో సంబురాలు
- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం

మదనపల్లి, మార్చి 25, మనం న్యూస్ ప్రతినిధి: మదనపల్లి పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 31వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణంలో శనివారం అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలు కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణను నేర్పించడం జరుగుతోందన్నారు. తమ పాఠశాలలో విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించడం గర్వంగా ఉందన్నారు.దీని వెనుక ఉపాధ్యాయుల నిర్విరామ కృషి,విద్యార్థుల కఠోర శ్రమ ఎంతో ఉందని కితాబునిచ్చారు.తమ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడలు, కరాటే, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాల ప్రతిష్ఠను పెంచుతున్నారని కొనియాడారు.అంతేకాకుండా ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల అద్భుత ఫలితాలు సాధిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.గతంలో జాతీయ,రాష్ట్రస్థాయిలో చాలామంది ప్రముఖులు తమ పాఠశాలకు విచ్చేసి వారి అమూల్యమైన సలహాలను అందించారన్నారు.ఇకపోతే వచ్చే ఏడాది విజయభారతి హైస్కూల్ 32 వార్షికోత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.30 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, భవిష్యత్తులోనూ వారి సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు. ఇందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

టీటీడీ ఆయుర్వేద ఫార్మసీ నుంచి 314 నూతన ఉత్పత్తులు

- మార్చి 31న నూతన షెడ్ ప్రారంభం
- టీటీడీ జేఈవో సదా భార్గవి

తిరుపతి(టీటీడీ), మార్చి 25, మనం న్యూస్: నరసింగాపురంలోని టీటీడీ ఆయుర్వేద ఫార్మసీ నుంచి 314 నూతన ఔషధాలు తయారు చేయడానికి కసరత్తు జరుగుతోందని జేఈవో శ్రీమతి సదా భార్గవి తెలిపారు. మొదటి విడతగా 10 రకాల ఔషధాలు తయారు చేయడానికి అత్యాధునిక యంత్రాలతో ఏర్పాటు చేసిన నూతన షెడ్ ను మార్చి 31వ తేదీ ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. జేఈవో అధికారులతో కలిసి శనివారం సాయంత్రం ఆయుర్వేద ఫార్మసీ విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సదా భార్గవి మాట్లాడుతూ, రోగులకు, ఆధునిక వైద్యం అందించడానికి అదనంగా 314 రకాల ఔషధాలు తయారు చేయాలని యాజమాన్యం నిర్ణయించిందన్నారు. ఇందుకు అనుగుణంగా రూ.5 కోట్లతో ఫార్మసీని అభివృద్ధి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఫార్మసీలో ప్రస్తుతం 30 రకాల ఔషధాలను ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల 314 ఔషధాలకు ఫార్ములాలకు ఆయుష్ నుండి సర్టిఫికేషన్ లభించిందని చెప్పారు. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో తయారయ్యే ఔషధాలు టీటీడీ ఆయుర్వేద ఆసుపత్రిలో రోగులకు అందించడంతో పాటు ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా 50 శాతం ఔషధాలు ఉత్పత్తి వ్యయం చెల్లించేలా ప్రభుత్వానికి అందించేందుకు అనుమతి లభించిందని జేఈవో తెలిపారు. రెండవ, మూడవ విడతల్లో ఆయుర్వేద ఫార్మసీని మరింత అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. అంతకుముందు జేఈవో నూతన యంత్రాల ఏర్పాటు, ఫార్మసీ ప్రాంగణంలో నిర్మించిన షెడ్లను పరిశీలించారు. 31వ తేదీ ప్రారంభించనున్న 10 రకాల ఉత్పత్తులకు అవసరమైన ముడి పదార్థాలతో పాటు ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి ఆర్చి, సైన్ బోర్డులు, క్యాటలాగ్ తదితర అంశాలకు సంబంధించి జేఈవో అధికారులకు పలు సూచనలు చేశారు. చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఈ లు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్,ఫార్మసీ సాంకేతిక అధికారి డాక్టర్ నారపరెడ్డి, ఈఈ మురళీ కృష్ణ, డిఈ సరస్వతి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగల సంగ్రామ పాదయాత్ర ప్రారంభం

రామకుప్పం, మార్చి 25, మనం న్యూస్ : ఎస్సీ వర్గీకరణ సాధనకోసం శనివారం రామకుప్పం మండలం గడ్డురు గ్రామంలో సంగ్రామ పాదయాత్రిని ఎం. ఆర్పీ. ఎస్ పాపన్న సుబ్బన్న మాదిగలు జెండా ఊపి ప్రారంభించారు కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తప్పిన కేంద బి. జె. పీ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జాతీయా ఎం. ఆర్పీ. ఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో సంగ్రామ పాద పాదయాత్రని అంబేద్కర్ విగ్రహానికి పూజలు నిర్వహించి టపా సులు పేల్చి డప్పులు వాయిద్యా లతో ప్రాంభించామ న్నారు. ఈ కార్యక్ర మంలో ఎం. ఆర్పీ. ఎస్, ఎం. ఎస్పీ నాయకులు నియోజకవర్గ ఎస్. రాజ్ కుమార్ రవీంద్ర దేవరాజు మాదిగ మండల అధ్యక్షుడు గోవిందప్ప ఉదయ్ మాదిగ ప్రకాష్ రామ చంద్ర సతీష్ రమేష్ రవి సుబ్ర హ్మణ్యం రాజమ్మ చాముండి ఆముదమ్మా ఆడెమ్మ భవాని ఆంజి శంకర గణేష్ రాజేంద్ర శశి శివ మని మాదిగలు పాసల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

మదనపల్లె, మార్చి 25, మనం న్యూస్: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా పుంగనూరు మండలంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని ఏతూరు గ్రామానికి చెందిన హరినాథెడ్డి (47)కు భార్య గంగులమ్మ, కుమార్తె రేవతి ఉన్నారు. కుమార్తెకు వివాహం చేయగా భార్యాభర్తలిద్దరు గ్రామంలో వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తారు. హరినాథెడ్డి పొలంలో టమోటా పంట, మొక్కజొన్న పంట కోసం డ్వాక్రా గ్రూపుతో పాటు పలువురి వద్ద రూ.5.20 లక్షలు అప్పులు చేశాడు. అయితే పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో చేసిన అప్పులు చెల్లించలేక పోయాడు. దీంతో అప్పులు ఏవిధంగా తీర్చాలి అన్న బాధతో ఈనెల 24వ తేదీన పొలం వద్దకు వెళ్లి పురుగుమందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. అదే సమయానికి అక్కడికి వెళ్లిన గంగులమ్మను చూసి తాను అప్పులు తీర్చలేక చనిపోవాలని పురుగుమందు తాగినట్లు చెప్పడంతో ఆమె తన అల్లుడి సాయంతో ఆయన్ను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

శుక్రవారం రాత్రి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ హరినాథెడ్డి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పుంగనూరు పోలీసులు మదనపల్లెకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మార్చురికి తరలించి పోస్టుమార్టం అనంతరం శనివారం బంధువులకు అప్పగించారు. మృతుడి భార్య గంగులమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కుటుంబ పెద్ద మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమౌతున్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పరిశీలించిన మేయర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్, మార్చి 25, మనం న్యూస్: కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనం పనులను శనివారం మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి పరిశీలించారు. అధికారులను ఉద్దేశించి రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా నూతనంగా నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. 81 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ నిధులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనం ను నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ మోహన్ ని ఆదేశించారు. అనంతరం స్మార్ట్ సిటీ ఆఫీస్ నందు స్మార్ట్ సిటీ అధికారులతో మేయర్, కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న ఇండోర్ స్టేడియం, ఆర్ట్ స్టూడియో మొదలగు వాటిని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మేయర్ తో పాటు స్మార్ట్ సిటీ యం.డి. అనుపమ అంజలి,యస్.ఈ. మోహన్, జి.యం. చంద్రమౌళి, యం.ఈ. చంద్రశేఖర్, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

27వ తేదీన తగ్గు వారి పల్లి దినసరి మార్కెట్ వేలం

బంగారుపాలెం, మార్చి 25, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని తగ్గువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దినసరి మార్కెట్ ఈనెల 27వ తేదీన వేలం వేస్తున్నట్లు పంచాయతీ సర్పంచి వాణి ప్రియ పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్ తెలిపారు. 27వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం ఉంటుందని తెలిపారు. 10 గంటలకు వేలంలో పాల్గొన్నవారు 25000 రూపాయలు డిపాజిట్ కట్టాలని తెలిపారు. పంచాయతీలో ఆధ్వర్యంలో దండోరా కూడా వేసామని కార్యదర్శి దుర్గాప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు భవాని ఆంజి శంకర గణేష్ రాజేంద్ర శశి శివ మని మాదిగలు పాసల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించాలి

సత్యసాయి జిల్లా, మార్చి 25, మనం ప్రతినిధి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్ ఆదేశించారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ, ృఐఈఇ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎంఈజీపి కింద పరిశ్రమల స్థాపన కోసం నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై వాలంటీర్లకు ముందుగా అవగాహన కల్పించి నిరుద్యోగులకు కరపత్రాలు అందించేలా చూడాలన్నారు. పరిశ్రమల స్థాపన కోసం ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. జిల్లాకు కేటాయించిన స్టాండప్ ఇండియా లక్ష్యాలను చేరుకోవాలని, ఆ దిశగా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా కింద బ్యాంకులకు ఎక్కువ దరఖాస్తులను అందించే విధంగా చూడాలన్నారు. సింగల్ డెస్క్ పోర్టల్ గ్రీవెన్స్ లను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గడువులోపు గ్రీవెన్స్ లను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 2020 – 23 కు సంబంధించి 14 మంది లబ్ధిదారులకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ అందించే విషయమై సిద్ధం చేసిన ప్రతిపాదనలకు కమిటీ ఆమోదించింది.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎస్.చాంద్ భాష, ఏపీపీసీబీ ఎన్విరాన్మెంటల్ అధికారి శంకర్రావు, ఏపీఎస్ఎస్డీసీఎల్ డిఈఈ మోసెస్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్, లీడ్ జిల్లా మేనేజర్ సాయినాథ్ రెడ్డి, ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ ప్రకాష్, జిల్లా ఫైర్ అధికారి శంకర ప్రసాద్, దళిత్ చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరమణ, దళిత్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్, ఎస్సీ,ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, అహుడ వైస్ చైర్మన్ ముని కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

అగలి మార్చి 25 మనం న్యూస్: పౌష్టికాహారం తీసుకోవడం వల్లే బాలింతలు గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ నరసమ్మ మధు, ఎంపీటీసీ జయమ్మ సురేష్ లు అన్నారు, శనివారం పి. బ్యాడిగె ర అంగన్వాడీ కేంద్రంలో సెక్టర్ పరిధిలో గల గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీల ఆధ్వర్యంలో నిర్వహించే పౌష్టికాహార వారోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.6 నెలల నుంచి 3 సంవత్సరాలు,3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల లోపు చిన్నారులు,బాలింతలు, గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ఎంతో అవసరమని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. పి బ్యాడిగెర అంగనవాడి వర్కర్ భాగ్యమ్మ మాట్లాడుతూ శిశువుకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ముర్రుపాలతో పిల్లల్లో పోషకాహారం లోపం, శ్వాసకోశ వ్యాధులు, విరోచనాలు, నివారించబడి శిశు మరణాలు తగ్గుతాయన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆహారంలో నిత్యం ఆకుకూరలు,పండ్లు, తృణధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు,పాలు, మాంసకృతులు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లో గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు.పి బ్యాడిగరా అంగన్వాడి వర్కర్ భాగ్యమ్మ, జయమ్మ, శిల్ప,లక్ష్మీనరసమ్మ, జ్యోతి,వెల్ఫేర్ అసిస్టెంట్ రెబక రాణి, ఎం ఎల్ ఎచ్ పి రక్షిత, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

పావగడ కాంగ్రెస్ అభ్యర్థిగా వెంకటేష్

మడకశిర,మార్చి 25,మనం న్యూస్: కర్నాటకలోని తుమకూరు జిల్లా పావగడ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి,ప్రస్తుత ఎమ్మెల్యే వడ్డే వెంకటరమణప్ప కుమారుడు ఎచ్.వి.వెంకటేష్ కు ఖరారు చేసినట్లు సమాచారం.పావగడ తాలూకు హనుమంతనహళ్లికి చెందిన వెంకటేష్ జిల్లా పంచాయతీ సభ్యుడిగా,కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా ప్రజా సేవచేస్తూ ప్రజల్లో గుర్తింపు పొందినవిషయం తెల్సిందే.తన తండ్రి మాజీ మంత్రి,ప్రస్తుత పావగడ ఎమ్మెల్యే వెంకటరమణప్ప కు వయసు కావడంతో తన కుమారుడికి ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ తీసుకుని రావడంలో తొలి విజయం సాధించడం విశేషం.కర్నాటకలో త్వరలోనే జరగనున్న విధానసభ ఎన్నికల్లో పావగడనుంచి గాలి జనార్దన రెడ్డి కొత్తగా స్థాపించిన కల్యాణ రాజ్య ప్రగతి పార్టీ అభ్యర్థిగా నేరలకుంటే నాగేంద్ర కుమార్ ను ఇప్పటికే ఖరారు చేసిన విషయం తెల్సింది.అంతే కాక ఇటీవలే ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గాలి జనార్దన రెడ్డి పావగడ పర్యటన విజయవంతమైన విషయం తెల్సిందే.ఇక అధికారపార్టీ బిజెపి,జెడిఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఖరారు కావాల్సిఉంది.

అక్క చెల్లెమలా ముఖంలో చిరునవ్వు చూడాలనేదే సీఎం జగన్ లక్ష్యం

సత్యసాయి జిల్లా , మార్చి 25 మనం ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో భాగంగా నేడు మూడో విడత ఆడపడుచుల అక్కచెల్లముల ఖాతాల్లోకి నేరుగా వైయస్సార్ ఆసరా ఏలూరు జిల్లా దెందులూరు నుంచి శనివారం వైఎస్సార్ ఆసరా పథకం కింద మూడవ విడత ఆర్థిక సహాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. పుట్టపర్తి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని, పుడా వైస్ చైర్మన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీలక్ష్మి, డిఆర్డిఏ పిడి నరసయ్య, రంగే గౌడ మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో 28,127 సంఘాలలోని 2,77,574 మంది సభ్యులకు రూ.216.55 కోట్ల లబ్ధి జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం కింద మూడవ విడతలో భాగంగా జిల్లాలో 28,127 సంఘాలలోని 2,77,574 మంది సభ్యులకు రూ.216.55 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద 2020 సెప్టెంబర్ 11వ తేదీన మొదటి విడతలో భాగంగా జిల్లాలో 27,941 సంఘాల సభ్యులకు రూ.214.37 కోట్లు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఈ పథకం కింద రెండవ విడతలో భాగంగా 2021 అక్టోబర్ 7వ తేదీన జిల్లాలో 28,071 సంఘాల సభ్యులకు 217.11 కోట్ల రూపాయలు లబ్ధి కలిగిందన్నారు. అక్క చెల్లెమ్మల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకు రావాలని, వారి కుటుంబానికి సుస్థిరమైన ఆదాయం రావాలని, వారు సృష్టించుకునే వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకొని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ లక్షాధికారులు కావాలనే మంచి ఆలోచనతో వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులకు రూ.216.55 కోట్ల మెగా చెక్కును పంపిణీ చేయడం జరిగింది.

సిఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వాల్మీకి సోదరులు

మడకశిర,మార్చి 25,మనం న్యూస్: బోయ,వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీలో బిల్లుకు ఆమోద ముద్రవేశి కేంద్ర ప్రభుత్వంనకు నివే దిక పంహౌదుకు తనవంతు బాధ్యతగా కృషిచేసిన సిఎం కు మడకశిరని యోజకవర్గం వాల్మీకి సోదరులు ప్రత్యేక దన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మడకశిర ఎంపీపీ కవిత సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు సురంగాల లక్ష్మయ్య, బలరాం,తదితరులు నాయకులు సతీష్ కుమార్,సురంగాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బోయ,వాల్మీకి వర్గాలను ఎస్టీ జాబితాలోకి చేర్పించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని భరోసానిచ్చిన విషయం తెల్సిందేనన్నారు.చెప్పాడంటే చేస్తాడంతే అన్న నినాదంకు కట్టుబడి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పకుండా,మడమ తిప్పకుండా బోయ,వాల్మీకిలను బిసి జాబితాలోకి చేర్పించే దిశగా ఎట్టకేలకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడంతోపాటు ఆమోద ముద్రవేసి కేంద్ర ప్రభుత్వంనకు నివేదించడంపట్ల యావత్ వాల్మీకిలు జగనన్నకు రుణపడి ఉంటామన్నారు.అంతే కాకుండా సిఎం కు మనమందరం అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు గుండుమల చంద్ర,అగళి లింగరాజు,రొళ్ల ఈరనాయక,కొంకల్లు శివకుమార్,అమరాపురం ధనుంజయ,తదితరులు పాల్గొన్నారు.

ఎస్పిఓ ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి

కణేకల్ మనం న్యూస్ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్పీఓ ఉద్యోగాలను ఇలాంటి సమాచారం లేకుండా తొలగిస్తూ ఉత్తరంలో ప్రకటించడం దారుణమని. దీన్నే అలసగా తీసుకున్న కొంతమంది కర్ణాటక రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున మద్యం మాదకద్రవ్యాలు గుట్కా ప్యాకెట్లు విచ్చలవిడిగా గ్రామస్థాయిలో సరఫరా అవుతున్నాయి. వీటిని నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన ఎస్ పి ఓ లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలి రాష్ట్రంలో ఎస్ పి ఓ ఉద్యోగాలు తొలగించడం వల్ల చెక్ పోస్ట్ వద్ద భద్రత లరాష్ట్రంలో ఉన్నటువంటి అన్ గుట ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది రాష్ట్రం ఎంతోమంది యువకులకు ఉపాధి లేకుండా చేసేటటువంటి ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణ

ఎస్పిఓ లకు మళ్ళీ ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఇప్పుడు సంవత్సరం అవుతున్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా యువకులకు పూర్తిగా ఉపాధి లేకుండా చేస్తూ యువకుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారు చెక్ పోస్టులు వద్ద ఎస్పిఓలు లెక్క పోవడం తో కర్ణాటక రాష్ట్రము నుంచి మద్యం గుట్కా మాధక ద్రవ్యలు విచ్చలవిడిగా వస్తున్నపటికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉన్న తాధికారులు ఎవరికి వారే యమునా తీరే అనే టువంటి ఈ ఎస్ పి ఓ ఉద్యోగాలపై సరైన వంటి పద్ధతి కాదు మీ ధోరణి మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.మరి అదేవిధంగా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన ఎస్పీఓ ఉద్యోగాలను భర్తీ చేయాలిలేని పక్షంలో చలో అసెంబ్లీ ముట్టడి కూడా పిలుపునిస్తామని ఈ సందర్భంగా శ్రప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తరుపున నుండి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. అసెంబ్లీలో ఎస్పిఓ ఉద్యోగాలు గురించి చర్చించి నిర్ణయం తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధం అని పి డి ఎస్ యు రాయదుర్గం డివిజన్ కార్యదర్శి మల్లెల ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

నూతన దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సాఫిగా సాగాలి

డి.హీరేహాల్ మనం న్యూస్ ముడిపడిన మూడుముళ్ల బంధంతో ఒక్కటైన మీ దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సాఫిగా సాగాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. శనివారం డి. హీరేహాల్ మండల పరిధిలోని హెచ్. ఎస్.తాండా గ్రామ నివాసులు దేశవత్ కుటుంబ సభ్యులు కస్యనాయక్, లక్ష్మీ బాయి దంపతుల ఆహ్వానం మేరకు వారి నూతన వధూవరులు అయిన వారి కుమారుడు ఉపేంద్రనాయక్-శిల్పాబాయి వివాహ కార్యక్రమానికి ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న ఇతర సభ్యులతో కలసి హాజరయ్యారు. మీ వైవాహిక జీవితం చిన్న కలహాలకు కూడా తావివ్వకుండా సంసార జీవితం హాయిగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ దీవిస్తున్నట్లు ఆయన తెలిపారు. మూడుముళ్ళతో ఒక్కటైన మీ వివాహ బంధం సమస్యలకు గురి కాకుండా ఒకరినొకరు అర్థం చేసుకుంటూ జీవనం సాగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.హమాలి సభ్యులతో కాసేపు ముచ్చటించిన వాల్మీకి అధ్యక్షులు మండల కేంద్రంలోని నల్లబండ్ల వంద్రప్ప, నాగయ్య ల ఆధ్వర్యంలో శ్రీ సాయిబాబా హమాలి యూనియన్ సభ్యులను శనివారం కలుసుకొని వారితో కాసేపు ముచ్చటించి వ్యసనాలకు బానిసలు కాకుండా మీ పిల్లలను ఆడ మగ అన్న తేడా లేకుండా విద్యావంతులను చేయాలని వారికి సూచించారు. కష్టపడి సంపాదించిన సొమ్మును వృధా ఖర్చులకు ఉపయోగించకుండా మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఎంతో కొంత దాచుకుంటూ సేవ చేయాలనీ తెలిపారు. అనంతరం వారందరితో కలిసి మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి మహర్షి విగ్రహం ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారం అందిస్తానని ఆయన వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంక్షేమ సేవా సమితి సిద్ద లింగప్ప, రాముడు, మిత్రులు పైగిరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు, విరామ విద్యుత్ ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పెనుకొండ మార్చి 25 మనం న్యూస్ పట్టణంలోని ఎంక్యూఏ గ్లోబల్ ట్రస్ట్ ఆవరణంలో శనివారం ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ మరియు ఎం క్యూ ఏ గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ప్రతి మహిళ ధైర్యంగా వచ్చే సమస్యలను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. సమావేశానికి క్రాంతి మహిళా సంఘం సభ్యులు దాదాపు 200 మంది సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం క్యూ ఏ ట్రస్ట్ అధ్యక్షులు కలీముల్లా, ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ అధినేత్రి చంద్రకంజులాల్, గుట్టూరు పశు వైద్యాధికారి జాహ్నవి, క్రాంతి సొసైటీ అధ్యక్షురాలు బదురునిషా, డైరెక్టర్లు హబ్సిబామార్గరేట్, మేరీ సువర్ణ, తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

ఉరవకొండ, మార్చి 25, మనం న్యూస్: ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయం 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని గురుస్వామి మారుతీ సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, పుష్పార్చన, మహామంగళహారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఉం డబండ పెద్దఎర్రస్వామి, మారెప్ప, గోవిం దు, అన్నమయ్య, సురేష్, రాగురాములు భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మండల బోయ వాల్మీకి సోదరులు

అగలి మార్చి 25 మనం న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బోయ వాల్మీకి సోదరులకు గతంలో పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి బోయ వాల్మీకి సోదరులకు ఎస్టి హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీ విధంగా మాట మార్చకుండా మాట నిలబెట్టుకున్నందుకు ముఖ్యమంత్రి కి బోయ వాల్మీకి కుటుంబ సభ్యుల తరపున వారికి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశి ధన్యవాదాలు తెలుపుతున్నాము అలాగే గత ప్రభుత్వాలు లాగా చేయకుండా పకడ్బందీగా వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసి బోయ వాల్మీకిల గురించి పూర్తిగా అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వంలో ఆమోదం పొందే విధంగా ఆధారాలు సమకూర్చి ఇచ్చిన మాట ప్రకారమే పార్లమెంటులో మన గలం వినిపించడానికి అనంతపురం జిల్లా నుండి పార్లమెంట్ సభ్యుడిగా బోయ వాల్మీకి కులస్తుడు తలారి రంగయ్య పార్లమెంట్ సభ్యుడిగా పంపించినారు ఈసారి జగన్మోహన్ రెడ్డి పట్టుదలతో పార్లమెంటులో ఆమోదం పొంది ఎస్టి హోదా కల్పిస్తారని ఆశ భవంతో ఉన్నాము ఏదేమైనా మాట ప్రకారం మడమ తిప్పకుండా మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బోయ వాల్మీకి సభ్యులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్ రాజ్ వైయస్సార్సీపి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ లింగరాజు సచివాలయ కన్వీనర్ నాగరాజు మండల సోషల్ మీడియా కన్వీనర్ నారాయణ కో కన్వీనర్ రమేష్ మరియు మంజునాథ తదితరులు అసెంబ్లీ తీర్మానం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమాలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేంద్ర కుమార్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్ రాజ్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నియోజకవర్గ కో కన్వీనర్ లింగరాజు సీనియర్ నాయకులు గోవిందప్ప డీలర్ శ్రీనివాస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ నారాయణ కో కన్వీనర్ రమేష్ పాండురంగప్ప ఓబన్న మారుతి ఇరిగేపల్లి రమేష్ మరియుబోయ వాల్మీకి సోదరులు మరియు దళిత క్రిస్టియన్లు కార్యక్రమంలో పాల్గొన్నారు

మార్చి 31న టీటీడీ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ప్రారంభం : జేఈవో సదా భార్గవి

తిరుపతి(టీటీడీ), మార్చి 25, మనం న్యూస్: టీటీడీ గోశాలలో ఉన్న సుమారు 2 వేల గోవులు, పశువులకు బలవర్ధకమైన సమగ్ర దాణా అందించాలనే ఉద్దేశంతో గోశాలలో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మించామని జేఈవో సదా భార్గవి తెలిపారు. జేఈవో అధికారులతో కలసి శనివారం సాయంత్రం ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ, రూ 11 కోట్ల విరాళంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మించినట్లు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, అమెరికాకు చెందిన డ్యూ బయోటెక్ సంస్థ తో టీటీడీ ఎంఓయు కుదుర్చుకుందని ఆమె తెలిపారు. ఈ ప్లాంట్ ను మార్చి 31వ తేదీ టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవోఎ వి ధర్మారెడ్డి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ, టీటీడీ గోశాలలోని గోవులు ఇస్తున్న పాలలో ఉండాల్సినన్ని ప్రోటీన్లు లేవని చెప్పారు. ఈ విషయం తాము పరిశోధనల ద్వారా తెలుసుకుని టీటీడీ కి సూచించామన్నారు. టీటీడీ సొంతంగా ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మాణానికి ముందుకు రావడంతో ఎంఓయు కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాణా ఇవ్వడం ద్వారా గోవులు ఇస్తున్న పాలలో ప్రోటీన్ శాతం బాగా పెరగడంతో పాటు 10 నుంచి 15 శాతం ఎక్కువగా పాలు లభిస్తాయని అన్నారు. మార్చి 31వ తేదీ నుంచి ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ద్వారా దాణా తయారీకి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ రెడ్డి,పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రవి పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు వెళ్లాలి..

డీఈవో మీనాక్షి దేవి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ధర్మవరం మార్చి 25. మనం న్యూస్: ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు వెళ్లినప్పుడే అనుకున్న విజయం తప్పక వస్తుందని డీఈవో మీనాక్షి దేవి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ గరల్స్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులు నిర్వహించిన సరస్వతీ పూజకు శనివారం వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన తో పాటు సరస్వతి మాతకు పూజలను నిర్వహించారు. అనంతరం డిఇఓ, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడుతూ ఇప్పటికే ఈ పాఠశాల రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిందని, ఆ గుర్తింపును మరింత రెట్టింపు చేసే లాగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు చక్కగా రాసి ఉత్తమ ఫలితాలతో ముందుండాలని వారు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పరీక్షా సమయంలో తమ తమ పిల్లలను ప్రోత్సహిస్తూ, మంచి ఉత్తీర్ణ సాధించేలాగా కృషి చేయాలని తెలిపారు. తదుపరి కరాటే మాస్టర్ ఇనాయత్ బాషా పాఠశాలలో ఉచిత కరాటేను విద్యార్థినిలకు నేర్పడం గర్వించదగ్గ విషయమని తెలుపుతూ కరాటే మాస్టర్ను ముఖ్య అతిథులు అభినందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కరాటే విద్య ప్రదర్శన కూడా అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లావణ్య, వైస్ చైర్మన్ ఉమాలతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

యర్రావారిపాలెం, మార్చి 25, మనం న్యూస్: ఎర్రవారిపాలెం మండలం నెరబైలులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలియజేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు గురించి రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రిలో అప్పుడే ప్రసవించిన తల్లి బిడ్డ లను పలకరించి వైయస్సార్ బేబీ కిట్ ను అందించారు. జిల్లా వైద్యాధికారి శ్రీహరి నెరబైలు ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతగుంట లో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. టీకాలు వేయించుకున్న పిల్లలతోనూ తల్లులతోను ప్రత్యేకంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. సకాలంలో టీకాలు వేసుకుంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు అయితే ప్రభుత్వం ద్వారా అందే అటువంటి పథకాలు ద్వారా ఎంతగానో లబ్ధి పొందవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారు అన్నారు. అవస రమైతే 108 వాహనాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు అన్నారు. రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని అవసరమైతే తప్ప ఇంటి నుంచి ఎవరు బయటకు వెళ్ళద్దన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు ఉండకుండా చూసుకోవాలన్నారు. నిల్వ ఉండటం దోమలు వృద్ధి చెంది రోగాలను బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లీ న కుమారి. డాక్టర్ కళ్యాణ్ కుమార్,, హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణమ్మ., స్టాఫ్ నర్స్ సిబ్బంది, పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి మురుగన్

తిరుమల, మార్చి 25, మనం న్యూస్ : నేటి శనివారం ఉదయం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని సేవించి దర్శించుకున్న కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డా. మురుగన్. శ్రీవారి దర్శన అనంతరం మీడియా తో మాట్లాడుతూ దేశ ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని తిరుమల శ్రీవారిని కొరుకున్నానని తెలిపారు.....

కూడేరు మండల వ్యాప్తంగా బిపిటి బియ్యం అంటూ చేసే వ్యాపారులపై ఆలోచించి బియ్యం తీసుకోండి..

ఇలాంటి వారిపై అనుమానం వస్తే వారి వెహికల్ ఫోటో వారి ఫోన్ నెంబర్ కూడేరు ఎస్సై కు, తెలియజేయండి



కూడేర మార్చి 25 (మనం న్యూస్): స్థానిక మండలం కేంద్రంలోని యువత గ్రామాలలో బిపిటి బియ్యమును విక్రయిస్తున్న వారిపై రైతులు పునరాలోచనచేసి మీకు రైతులకు గ్యారెంటీగా మంచి ఒరిజినల్ బియ్యం అనుకుంటే తీసుకోవచ్చని చాలామంది క్రిమినల్స్ రైతులను మోసం చేస్తూ రైతులకు చూపించే వర్జినల్ బి పి టి రైస్ వ్యాపారం చేసేవారు విక్రయిస్తే ఆ ప్యాకెట్లలో చూస్తే మొత్తంగా స్టోర్ బియ్యం గా కొన్న లబ్ధిదారులు వారిచేసిన మోసాన్ని చూసి లబోదిబోమంటున్నాడని కావున మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు ఇలాంటి వారిని మిమ్మలను మోసం చేయకుండా మీకు అనుమానం వస్తే కూడేరు పోలీస్ స్టేషన్కు ఫోన్ చేయవలసిందిగా మండల ప్రజలను కోరుకుంటున్నాం అని ఎస్ ఐ సత్యనారాయణ మండల ప్రజలకు తెలియజేశారు. కలగళ్ల రైతులు ప్రజలు ఇచ్చిన కంప్లైంట్ మేరకు వాహనమును సిసి ఫుటేజ్ ద్వారా గుర్తించినట్లు ఎస్సై విలేకరులకు తెలియపరచడం జరిగినది.

రాహుల్ గాంధీ పై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు తగదు

- రెండేళ్లు జైలు శిక్ష, అనర్హత వేటు పై రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో నిరసన

మదనపల్లి, మార్చి 25, మనం న్యూస్ ప్రతినిధి: కాంగ్రెస్ అగ్ర నేత, ఎంపీ రాహుల్ గాంధీ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా రెండేళ్లు జైలు శిక్ష, అనర్హత వేటును నిరసిస్తూ మదనపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రెడ్డి సాహెబ్ ఆందోళన చేపట్టారు. శనివారం స్థానిక బెంగుళూరు బస్టాండు వద్ద ఇందిరమ్మ విగ్రహానికి పూల మాల వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఈ మధ్య చేసిన భారత్ జోడో యాత్రతో భారత దేశానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉందన్న భరోసాను బీజేపీ జీర్ణించుకోలేక పోతుందని

చెప్పారు. ఇందుకోసమే కేంద్రంలో బిజెపికి ప్రత్యామ్నాయం లేకుండా చేయడం కోసం రాహుల్ గాంధీకి విధించిన రెండేళ్ల జైలు శిక్ష, ఆ వెంటనే అనర్హత వేటు వేయడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడంతో పాటు, ప్రజాస్వామ్యాన్ని ప్రతికించు కోవడానికి బిజెపి యేతర పార్టీలన్నీ ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ పై రాజకీయ దురుద్దేశంతోనే కేసు బనాయించి, ప్రశ్నించే గొంతుకను నొక్కడం జరిగిందన్నారు. ఇలాంటి నిర్ణయాలు భారత ప్రజా ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదకరమని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కొనలేక చట్టాలను అడ్డం పెట్టుకొని బిజెపి ఎంతో ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఎంపీ పై తీసుకొన్న నిర్ణయాన్ని ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం మండలం ఇంచార్జి ఖాదర్ బాషా, మహబూబ్ పీర్, ఖాజా పీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా నిధులు మంజూరు

అగలి, మార్చి 25 మనం న్యూస్ :ఇందిరా క్రాంతి పతం మహిళా స్వయం సహాయక సంఘంలోని మహిళలకు వైయస్సార్ ఆసరా మూడవ విడత కింద అ గలి మండల వ్యాప్తంగా 584 సంఘాల్లోని 6 0 3 5 మంది మహిళలకు రూ.3.74 కోట్లు ఆసరా నిధులు మంజూరైనట్లు ఎంపీపీ రేణుక కామరాజ్ తెలిపారు. ఇందులో భాగంగా ఇ నగలురు పంచాయతీలో 57 సంఘాలకు రూ.37 లక్షలు, హళ్లికేరా పంచాయితీలో 31 సంఘాలకు రూ.29 లక్షలు, నరసాంభూది పంచాయతీలో 72 సంఘాలకు రూ.41 లక్షలు, కోడిపల్లి పంచాయతీలో 59 సంఘాలకు రూ.27 లక్షలు, రాగే లింగనపల్లి పంచాయతీలో 45 సంఘాలకు రూ.66 లక్షలు, పి.బాడిగెర పంచాయతీలో 51 సంఘాలకు రూ.23 లక్షలు, మదూ డీ పంచాయతీలో 70 సంఘాలకు రూ.34 లక్షలు, అలూ డి పంచాయతీలో 70 సంఘాలకు రూ.41 లక్షలు, అ గలీ పంచాయతీలో 44 సంఘాలకు రూ.34 లక్షలు, హెచ్ డి హళ్లి పంచాయతీలో 41సంఘాలకు రూ.9 లక్షలు, ఇరిగేపల్లి పంచాయతీ లో 44 సంఘాలకు 29 లక్షలు మూడవ ఉడత వైయస్సార్ ఆసరా నిధులు మంజూరైనట్లు ఎంపీపీ తెలిపారు.2019 సార్వత్రిక ఎన్నికల నాటికి పొదుపు సంఘాల పేరిట మహిళలకు బ్యాంకులో ఉన్న అప్పు మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తున్న సంగతి తెలిసిందే. అక్క చెల్లెమ్మల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకురావాలని వారి కుటుంబానికి సుస్థిరమైన ఆదాయం రావాలని వారు సృష్టించుకునే వ్యాపారం మరియు జీవనోపాధి అవకాశాలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకొని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ లక్షాధికారులు కావాలని మంచి ఆలోచనతో వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎంపీపీ తెలిపారు.

మహిళా మనులకు అండగా సీఎం జగన్ ఒక్కరే

సర్పంచ్ చామంతి

చిలమత్తూరు, మార్చి 25 మన న్యూస్ : మండల కేంద్రం శెట్టిపల్లి పంచాయితి సచివాలయ పరిధి లో రైతు బరోసా కేంద్రం లో వైఎస్సార్ ఆసరా 3 వ విడత ఋణ మాఫీ నీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేతులమీదుగా శనివారం ప్రత్యక్ష కార్యక్రమం వీక్షించేందుకు పంచాయితీ లోని మహిళలు హాజరయ్యారు ...ఈ సందర్భం గా సర్పంచ్ చామంతి. ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళకు అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ను నేరుగా మహిళ ల బ్యాంక్ ఖాతాలకు చేరవేస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి వారు కొనియాడారు ఉగాది పండుగ ముగించుకొని సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళ పట్ల గౌరవాన్ని ఉంచి ఇచ్చిన మాట ప్రకారం అనుకున్న సమయానికి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వారు తెలిపారు..ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి జితేంద్ర నాయక్. నరేంద్ర నాయక్. సీసీ ఆదినారాయణరెడ్డి . సుదాకర్ సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్స్ మరియు అంజినేయులు విఓఎ లావణ్య విఓఎ 4 గ్రామాల సంఘ సభ్యులు హాజరయ్యారు.

పౌష్టికాహారంతోనే మహిళలకు మెరుగైన ఆరోగ్యం

వి కోట, మార్చి 25, మనం న్యూస్: మహిళలు పౌష్టికాహారం తో పాటు సమతుల్య ఆహారం తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధించగలు గుతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత తెలిపారు. మండల కేంద్రమైన వి కోట లోని బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల అంగన్వాడీ కేంద్రం లో శనివారం అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీ స్త్రీలతో పాటు బిడ్డ తల్లులకు కౌమార బాలికలకు వివిధ పథకాలు ద్వారా పోషక ఆహారం అందిస్తోందని తెలిపారు. ప్రకృతిలో సహజంగా లభించే పండ్లను పాలు గుడ్లు తప్పనిసరిగా మహిళలు తీసుకోవాలని ఉపసర్పంచ్ అక్మల్ సూచించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో చేసిన వివిధ రకాల పిండి వంటలను , పండ్లను మహిళలకు అంద జేశారు. తాజా కూరగాయలు పండ్లు తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యానికి సహకరిస్తాయని ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని మండల వైస్ ఎంపీపీ తమీం ఖాన్ తెలిపారు. మహిళలకు సూచించారు . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా పోలీస్, అంగన్వాడీ సిబ్బంది పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

కొత్తఇండ్లులో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు

- సర్పంచ్ ఆసియా బేగం కుమారుడు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో బోర్లుకు మరమ్మత్తులు, కొత్త మోటార్లు ఏర్పాటు

మదనపల్లి, మార్చి 25, మనం న్యూస్ ప్రతినిధి: మదనపల్లి రూరల్ మండలం,కొత్తఇండ్లు పంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా వైఎన్ఆర్సిపి యువ నాయకులు, సర్పంచ్ ఆసియా బేగం కుమారుడు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. శనివారం పంచాయతీలో ఎక్కడెక్కడ తాగునీటి బోర్లు ఉన్నాయి, పనిచేస్తున్న బోర్లను, పనిచేయని బోర్లను గుర్తించారు. మరమ్మతులకు గురైన బోరు మోటార్లు, స్టార్టర్లు, కేబుళ్లు మార్చి వినియోగంలోకి తెచ్చారు. రాబోవు వేసవిలోను, శ్రీరామనవమి, పవిత్రమైన రంజాన్ మాసం దృష్టిలో ఉంచుకొని యువ నాయకులు ఇర్ఫాన్ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుస్తూ నివారణ చర్యలు తీసుకున్నారు. పనిచేయని బోరు మోటర్లు స్థానంలో కొత్త మోటర్లు బిగించి తాగునీటి సమస్య పరిష్కారమయ్యేలా శ్రద్ధ చూపారు. తాగునీటి సమస్యతో పాటు, పారిశుద్ధ్యం తొలగింపు, వీధిలైట్లు ఏర్పాటు, మురుగునీటి కాలువలు నిర్మాణం, సిసి రోడ్లు ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు పైన కూడా సర్పంచ్ ఆసియా బేగం ఆధ్వర్యంలో ఇర్ఫాన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో ప్రజల నుండి తల్లి,తనయుడు గుర్తింపు తెచ్చుకుంటున్నారు. పంచాయతీ అభివృద్ధిలో ఎంపీడీవో తాజ్ మహ్మర్, ఎంపీటీసీ అమీరున్నిసా, మాజీ కోఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, పంచాయతీ అధికారులు, సిబ్బంది తోడ్పాటు ఇస్తున్నట్లు ఇర్ఫాన్ తెలిపారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి సిద్ధం కండి: ఆర్.చంద్రశేఖర్ రెడ్డి

రాప్తాడు, మార్చి 25 మనం న్యూస్ : కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు,వ్యవసాయ కార్మికులు,ప్రజలు,రైతులు, కౌలురైతుల సమస్యలను పరిష్కరించలేని హీనమైన స్థితిలో ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాప్తాడు మండల కేంద్రంలో జీపు జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక-కర్షక ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ పాల్గొని,మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అత్యంత ధనవంతులైన ఆదానీ, అంబానీ వంటి వారి సేవలో మునిగి తేలుతూ దేశ రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామిక హక్కులను మోడీ కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు ఎదురు తిరగకుండా ఉండేందుకు మతం పేరుతో ప్రజలను విడగొట్టి పరిపాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేకంగానూ, ప్రయివేట్ కార్పొరేట్ పెట్టు బడిదారులకు అనుకూలంగా ఉందన్నారు. మోడీ విధానాలను తూ.చా తప్పకుండా పాటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరు చాలా బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ముత్తూజ పోతులయ్య వెంకటనారాయణ గురు రాజా గాండ్లపర్తి పోతులయ్య రాప్తాడు మండల కార్యదర్శి బ్రహ్మ హమాలీలు వన్నూరు స్వామి లక్ష్మన్న

నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ప్రత్యేక పాఠశాలలో నేషనల్ సెరిబ్రల్ పాల్సీ అవగాహన

మదనపల్లి, మార్చి 25, మనం న్యూస్ ప్రతినిధి : మదనపల్లి మండలం కోళ్లబైలు పంచాయతీ, అమ్మ చెరువు మిట్ట సమీపంలో ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల శనివారం నేషనల్ సెరిబ్రల్ పాల్సీ అవగాహన దినం సందర్భంగా వెలుగు సిబ్బంది, జె.ఎన్. విజయ కుమారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి, జి.రమాదేవిలను స్వాగతించి పుష్ప గుచ్చాలు అందజేశారు. అనంతరం జె.ఎన్. విజయ కుమారి సెరిబ్రల్ పాల్సీ అంటే మెదడు పక్షవాతం అనీ, ఇది ఒక రుగ్మత అనీ, దీనిని నయం చేయడానికి ఎటువంటి మందులు లేవని తెలిపారు. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలకు ఫిజియో థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, ఆపరేషన్స్, సహాయ పరికరాలు ఉపయోగించడం ద్వారా వీరిలో రుగ్మత తీవ్రతను తగ్గించ గలమేగానీ నయం చేయలేమని చెప్పారు. ఈ సెరిబ్రల్ పాల్సీలోని రకాలు, వైవిధ్యాలు గురించి తెలియజే శారు. అనంతరం పి.లీనాకుమారి మాట్లాడుతూ ఆర్ పి డబ్ల్యూ డి 2016 యాక్ట్ ప్రకారంలో ఉన్న 21 రకాల వికలత్వాలకు సంబ ంధించిన రోజులను మన సంస్థలో నిర్వహించాలని చెప్పారు. ఇందులో భాగంగా ఈరోజు

సెరిబ్రల్ పాల్సీ అవగాహన రోజున జరుపుకుంటున్నామని తెలిపారు. దీనిని 2006వ సంవత్సరం నుండి అమలులోకి వచ్చిం దని తెలిపారు. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లల్ని ఒక సమూహంగా చేర్చి సమాజంలో కలిపి వారికీ అన్ని సహకారాలు పొందే అవకాశం కల్పించడం కోసం ఈ రోజును జరుపు

కుంటున్నామని తెలిపారు. అక్షయ, జ్యోతి కిరణ్, పవన్ నృత్య ప్రదర్శనలతో పిల్లలందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి , వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి , ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి, వెలుగు సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత సరి కాదు

రేణిగుంట, మార్చి 25, మనం న్యూస్: రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విఆర్ రావణన్ శనివారాన్ని చీకటి రోజుగా అభివర్ణించారు. తీర్పు వెలువడి 24 గంటలు కాకముందే, హైకోర్టుకు వెళ్లే అవకాశం ఉన్నా ఇలాంటి చర్య కు పాల్పడడాన్ని తప్పు పట్టారు. దీనిని రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కార్యక్రమంలో అంబుమాగన్, ఆటో శివ, రవి, రమేష్, రమణ, మియాం, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులచే పరీక్ష సామగ్రి పంపిణీ

కుప్పం, మార్చి 25, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి గోనుగురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం (1999-2000)పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పరీక్షా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదలతో చదివి మంచి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని పదవ తరగతి పరీక్షలు మంచి ఉత్తీర్ణత శాతాన్ని తెచ్చి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పి.బి. బాలసుబ్రమణ్యం ,ఎస్ ఆరుముగం, ఎన్ సుధాకర్ ,పి అమర్నాథ్, విజయ్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అంజనీ దేవి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నందుకు కాంగ్రెస్ పార్టీ నిరసన

కుప్పం, మార్చి 25, మనం న్యూస్ : కుప్పం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పుపడుతున్నం దుకు, కుప్పం నియోజవర్గం, కుప్పం బస్టాండ్ కూడలి వద్ద నిరసన తెలుపుతూ ఎన్‌డిఏ ప్రభుత్వంకు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బి ఆర్ సురేష్ బాబు మాట్లాడుతు దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన స్వచ్ఛమైన మచ్చ లేని నాయకుడు రాహుల్ గాంధీ గారని అలాం టి వ్యక్తి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ రెండు ఏళ్ల జైలుశిక్ష వెయ్యటం, ప్రజాస్వామ్యంలో సరైనవిధానం కాదని, దీన్ని తీవ్రంగా ఖండి స్తున్నాం, దీనిపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవి

కాణిపాకం, మార్చి 25, మనం న్యూస్: శ్రీ స్వామివారి దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

సెక్యులర్ వ్యవస్థలో మతమార్పిడిలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ వైఖరి

- బిజెపి రాజంపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి

మదనపల్లి, మార్చి 25, మనం న్యూస్ : అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ఎపి అసెంబ్లీ తీర్మానం చేసింది. రాజ్యాంగంలో లేని దళిత క్రైస్తవ నూతన నామకరణంపై తీర్మానం చేసిన పై రెండు తెలుగు దేశం, వైసిపి ప్రాంతీయ పార్టీ ల వైఖరి ని ప్రజలు గమనిస్తున్నారని బిజెపి అభిప్రాయపడింది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో దళిత క్రైస్తవులకు షెడ్యూల్ కులాలకు ఇచ్చే రిజర్వేషన్లు వర్తింపచేసే విధంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపడాన్ని బిజెపి తీవ్రంగా తప్పుపడుతోంది. సెక్యులర్ దేశంలో మత మార్పిడిలకు ఈ తీర్మానం ఊతమిచ్చే విధంగా ఉంది. ఇటువంటి అంశా లపై వైసీపి కనీసం అఖిలపక్షంతో కూడా చర్చించకుండా ఏకోన్మకంగా తీర్మానం చేయడాన్ని వైసీపి రాజకీయ ప్రయోజనాలకోసమే అన్నట్లు భావించాల్సి వస్తోంది.,షెడ్యుల్ కులాలు, తెగలకు సంబందించి వారి ఆర్థిక స్థితిగతులు, సామాజిక స్థితిగతుల్లో మార్పులు తీసుకుని వచ్చి వారి అభివృద్ధి కోసం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్దంగా కల్పిస్తే అందుకు భిన్నం గా ఎపి అసెంబ్లీ తీర్మానం చేయడం పై బిజెపి తీవ్రంగా విభేదిస్తోంది. ఎస్సీ వర్గాలకు చెందిన కొందరు క్రైస్తవాన్ని స్వీకరిస్తే వారికి క్రైస్తవంలో కూడా వివక్షత ఉందని అందువల్ల క్రైస్తవ మతం తీసుకున్న ఎస్సీ వర్గాలకు కూడా రిజర్వేషన్ కొనసాగించాలని గతంలో 2019 ఫిబ్రవరి రెండవ తేదీన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అసెంబ్లీ తీర్మానం చేసి భారత ప్రభుత్వానికి పంపించింది. ఆ తీర్మానం తిరస్కరణకు గురైంది. ప్రస్తుతం తాజాగా వైసీపి ప్రభుత్వం నేడు తాజాగా ఇదే అంశంపై తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడంపై బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. సాంఘిక సంక్షేమ శాఖలో ప్రభుత్వం అనేక సందర్భాల్లో ఉత్తర్వులు ఇచ్చి ఆర్థిక భద్రతా పథకాలు ద్వారా క్రైస్తవ మతంలోకి వెళ్లిన ఎస్సీలకు హాస్టల్ సౌకర్యం తో పాటు ప్రిమెట్రిక్, పోస్టు మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ప్రభుత్వాలు ఇస్తున్న పరిస్థితి ఉన్న దశలో మతం మారిన షెడ్యూల్ కులాల క్రిస్టియన్లకు ఇతర షెడ్యూల్ కులాల వారీతో సమాన హోదా కల్పనకు అవసరమైన రాజ్యాంగ సవరణకై భారత ప్రభుత్వాన్ని కోరుతూ అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని

అసెంబ్లీ తీర్మానం చేయడంలో రెండు కుటుంబ పార్టీల ప్రభుత్వాలు సెక్యులర్ రాజ్యాంగ వ్యవస్థలో మతరాజకీయాలు చేయాలన్న కోణంలో నే ఈ తీర్మానం వైసీపి ప్రభుత్వం చేసిందని బిజెపి రాజంపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి ఆరోపించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి పాదయాత్రలో వచ్చిన వినతులు కారణంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పునరుద్దరించాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి ప్రకటించారు అదేవిధంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా తీర్మానం చేసి ఆనాడు కేంద్రానికి పంపడం జరిగిందని తాజాగా మరోసారి పంపుతున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తే మత మార్పిడిలు ప్రోత్సహించే దిశగా ఉన్నాయి. ఈ మొత్తం వ్యవహారం సెక్యులర్ వ్యవస్థలో మతమార్పిడిలను ప్రోత్సహించేవిధంగానే ఎపి అసెంబ్లీ తీర్మానం కనపడుతోందని డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలు చేసిన తీర్మానా లను కోర్టులు కొట్టివేశాయి. ఈ విధమైనటువంటి తీర్మానాలు కోర్టులో నిలబడవని తెలిసి కూడా ఆచరణ సాధ్యం కానీ తీర్మానాలను అనాలోచితంగా దురుద్దేశపూర్వకంగా ప్రజల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి తమ పబ్బం కడుపుకోవాలనేటటువంటి కుటిల రాజకీయ దురు ద్దేశంతో వైసిపి ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని ఇది చాలా దురదృష్టకరమని, తమ రాజకీయాల కోసం మతాల మధ్య కులాల మధ్య ప్రజల మధ్య చిచ్చులు పెట్టడం మానుకోకపోతే ప్రజలే తగిన సమాధానం చెప్తారని డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి హెచ్చరించారు. ఇది అంబేద్కర్ గారు రచించినటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని,నిజమైన వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు లాంటిదని డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తన తప్పును తెలుసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పి తమ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డాక్టర్ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.

ఒత్తిడిని వదిలి పరీక్షలు రాయండి

- ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి, మార్చి 25, మనం న్యూస్: పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి వదిలి పరీక్షలు రాయాలని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్లో శనివారం పదో తరగతి విద్యార్థులకు సిపాయి విద్యాదీవెన ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యా ర్థులకు రాష్ట్రంలో జగన్ మావయ్య, శ్రీకాళహస్తిలో మధు మావయ్య అనేక కార్యక్రమాలతో అండదండలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు గురువులను విస్మరించరాదని, భారతదేశానికి వన్నె తెచ్చిన పలువురిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తిరిగి బహుమతులు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి విశ్వనాథ్, ఇన్చార్జ్ హెచ్ఎం శివకుమార్ ఇంగ్లీష్ మాస్టర్ బత్తినయ్య నాయుడు, సి ఆర్ పి

మునిమోహన్ నాయకులు రత్నం రెడ్డి, పెరుమాళ్ రెడ్డి, బుజ్జి రెడ్డి, కృష్ణారెడ్డి వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, బజాజ్ మురళీకృష్ణారెడ్డి, వన్నె కుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ భరత కుమార్ రెడ్డి, న్యాయవాది లక్ష్మీపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్ కుమార్, మధు రెడ్డి, దాము, మునికృష్ణారెడ్డి, చంద్ర రెడ్డి, దీపక్ రెడ్డి, హేమంత్ కుమార్ రెడ్డి పుదూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యారేజ్ రిపేర్ షాప్ నందు ఫుట్‌బాల్ టోర్నమెంట్

రేణిగుంట, మార్చి 25, మనం న్యూస్ ప్రతినిధి : స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా క్రీడలు జరుగుతున్నది అందులో భాగంగానే ఫుట్ బాల్ టోర్నమెంటు ను కేంద్రీయ విద్యాలయం వద్ద ఉన్న ఫుట్ బాల్ గ్రౌండ్ నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్నది చివరగా ఈరోజు ఫైనల్స్ కు సి ఎఫ్ షాపు మరియు సిబిఆర్ షాపు లు వచ్చాయి ఈ ఫైనల్స్ కు ముఖ్య అతిథిగా సి ఆర్ ఎస్ చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ దేవ సహాయం గారు విచ్చేసి ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని ఇరుజట్ల కెప్టెన్లమధ్య టాస్ వేసి ఆటను ప్రారంభించారు హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్లో ఇరుజట్లు చివరి ఆట వరకు గోల్ వేయలేదు చివరగా సూట్ అవుట్ లో సిఎఫ్ షాపు మూడు గోల్స్ సిబిఆర్ షాపు రెండు గోల్స్ వేయడంతో సి ఎఫ్ షాపు గెలుపొందింది గెలుపొందిన సి ఎఫ్ జట్టును సి డబ్ల్యూ ఏం దేవ సహాయం గారు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్పోరట్స్ ఆఫీసర్ ఉదయ కిరణ్ బోరా స్పోరట్స్ సెక్రటరీ గుణశేఖర్ అసిస్టెంట్ సెక్రటరీ రాబర్ట్ మజ్దూర్ యూనియన్ నాయకులు సురేందర్ రెడ్డి బాబు మునిరాదయ్య ఎంప్లాయిస్ సంగ్ నాయకులు శ్రీనివాసులు రవి మునయ్య మాజీ స్పోరట్స్ సెక్రటరీ సదాశివరెడ్డి ఉష క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పరిశీలించిన మేయర్, కమిషనర్

తిరుపతి, మార్చి 25, మనం న్యూస్: కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనం పనులను శనివారం మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి పరిశీలించారు. అధికారులను ఉద్దేశించి రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా నూతనంగా నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. 81 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ నిధులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనం ను నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ మోహన్‌ని ఆదేశించారు. అనంతరం స్మార్ట్ సిటీ ఆఫీస్ నందు స్మార్ట్ సిటీ అధికారులతో మేయర్, కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న ఇండోర్ స్టేడియం, ఆర్ట్ స్టూడియో మొదలగు వాటిని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశిం చారు. మేయర్‌తో పాటు స్మార్ట్ సిటీ యం.డి. అనుపమ అంజలి,యస్.ఈ. మెహన్, జి.యం. చంద్రమౌళి, యం.ఈ. చంద్రశేఖర్, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం

కాణిపాకం, మార్చి 25, మనం న్యూస్: శ్రీ స్వామి వారి దేవస్థానం శనివారం కార్యనిర్వాహణధికారి కార్యాలయం మీటింగ్ హాల్ నందు ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , మరియు కార్యనిర్వాహణాధికారి వెంకటేశ , అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన చర్చించారు,భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి, చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నరసింహులు శెట్టి, మారుతీశ్వరరావు, ప్రతిమ, కాంత మ్మ, వెంకటరమణమ్మ, రామసుబ్బమ్మ, సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంక ట నారాయణ, ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, హేమమాలిని, పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, కోదండ పాణి, తదితరులు పాల్గొన్నారు.

మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా సమీక్ష సమావేశం

శాంతిపురం, మార్చి 25, మనం న్యూస్: కేనుమాకులపల్లి గ్రామంలో వైఎస్సార్ మూడవ విడత ఆసరా పంపిణీపై మహిళలు సమీక్ష సమావేశం నిర్వహించారు.శాంతిపురం మండలంలోని పలు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సమైక్య వైయస్సార్ ఆసరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయతీలో మహిళలు వైయస్ ఆసరా పథకాలను ప్రతి ఒక్కరు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళల కోసం డ్వాక్రా సభ్యులు కోసం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు మహిళల కోసం చేపట్టారని అన్నారు. దీన్ని డ్వాక్రా మహిళలు సత్యం చేసుకోవాలని ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మహిళలకు సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెసుమాకులపల్లి సర్పంచ్ ఏవి జయరాం వైయస్సార్ నాయకులు రఘురాం రెడ్డి అప్పిరెడ్డి పీఎం గ్రేటా సిసి గోపి పంచాయతీ కార్యదర్శి మండల నాయకులు గ్రామ మహిళలు ఈవో లీడర్ గ్రామ సంఘ మిత్రులు డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్-వనపర్తికి మధ్య ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సుల ఏర్పాటు

- సురక్షితమైన ప్రయాణం కొరకు ప్రజలు ఆర్టీసీని ఆశ్రయించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి మార్చ్ 25 మనం ప్రతినిధి: జిల్లా ప్రజల అవసరాల దృష్ట్యా ఆర్టీసీ వనపర్తి డిపో నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వెళ్లే ప్రయా ణికులకు సౌకర్యవంతంగా ఉండేందుకు నూతనంగా రెండు సూపర్ లగ్జరీ బస్సులను శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తో కలిసి ప్రారంభించారు.తొలి బస్ టికెట్ కొని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక మంది ప్రజలకు సేవలు అందిస్తున్నది ఆర్టీసి సంస్థనేనని గుర్తు చేశారు.బస్సులను ఏర్పాటు చేసిన వనపర్తి డిపో మేనేజర్ పరమేశ్వరుని మంత్రి అభినంది ంచారు. అంతకుముందు ప్రజల సౌకర్యార్థం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జిల్లా ఆసుపత్రి ఆర్టీసీ బస్టాండ్ గాంధీ చౌక్ ఇంద్ర పార్క్ ల వద్ద కే ష సింగిరెడ్డి తారకమ్మ జ్ఞాపకార్థం సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాలను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.వేసవి తాపం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకే అంబలికేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల నుండి వివిధ పనుల మీద జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు, ఆసుపత్రుల్లో చికిత్స నిమిత్తం వచ్చే రోగులు, వారి బంధువులు అంబలి కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. జిల్లా ఖిఅరెస్ అధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ ,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి ,సునీల్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనులతో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు

వికారాబాద్, మార్చి 25, మనం ప్రతినిధి :వికారాబాద్ డిపిఆర్సి భవన్ లో శనివారం జరిగిన జాతీయ పంచాయతీ అవార్డులు 2023, జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. అవార్డులు సాధించిన గ్రామాలను మిగతా సర్పంచ్లు ఆదర్శంగా తీసుకో వాలని, భవిష్యత్తులో రాష్ట్ర, దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురా వాలని పిలుపునిచ్చారు.ఉత్తమ గ్రామలుగా ఎంపికైన 27 గ్రామ పంచా యతీలకు అభివృద్ధి పనులకు రూ .10 లక్షల చొప్పున నిధులను మంత్రి ఈ సందర్భంగా మంజూరు చేసారు.పల్లె ప్రగతితో పల్లెల్లో ప్రకృతి వనాలు, నర్సరీలు,మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీరు,24 గంటల విద్యుత్, వైకుంఠ ధామలు,హరితహారం తదితర సౌకర్యాల కల్పనతో ప్రజలు పట్టణాల నుండి పల్లెలకు వలసలు వస్తున్నారు. దేశ వ్యాప్తంగా టాప్ 20 ఉత్తమ గ్రామాల్లో 19 తెలంగాణ నుండే ఎంపిక అవ్వటం యావత్ తెలంగాణ సర్పంచ్ల విజయం అని మంత్రి పేర్కొన్నారు.

నూతన కలెక్టరేట్ భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

సూర్యాపేట మార్చి 25 మనం ప్రతినిధి: నూతన కలెక్టరేట్ భవనాన్ని కలెక్టర్ వెంకట్రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మే నెల చివరి నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ భవనంలోని అన్ని గదులను, పనితీరును పరిశీలించారు. ఆయనతో రోడ్లు భవనాల శాఖ డీఈ మహిపాల్‌రెడ్డి, జేఈ యుగేంధర్, ఇంజనీర్ కిషోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, మార్చి 25, మనం న్యూస్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హోం శాఖ మంత్రి మహమూద్ అలీని మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం మంత్రి జిల్లాకు వచ్చిన సందర్భంగా పోలీస్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంత్రిని కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకొని వెళ్లాలని సూచించారు.

రక్తహీనతపై అవగాహన పెంపొందించుకోవాలి

కరీంనగర్ కలెక్టర్ కర్ణన్

తిమ్మాపూర్, మార్చి 25 (మనం న్యూస్): రక్తహీనత వల్ల కలిగే ఆనారోగ్య సమస్యల గురుంచి ప్రతి మహిళా అవహగాన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ తెలిపారు. పోషన్ అభియాన్ లోభాగంగా శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి కళాశాలలో జనాందోళన్ క్యాంపైన్ లో విద్యార్థినుల కోసం అనీమియా రక్త పరీక్షా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు తీసుకునే ఆహారం, రోజు వారి అలవాట్లతో పాటు మిమ్మల్ని నిరాశపరుస్తూ , మీలోని ఏకాగ్రతను దెబ్బతీసే రక్త హీనతను గురించి అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 2 లక్షల 30 వేల మందికి అనీమియా పరీక్షలను నిర్వహించడం జరిగిందని, రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరు ఐరన్, మిల్లెట్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సమస్య తీవ్రతను బట్టి డాక్టర్ ను సంప్రదించి మందులను వాడాలని పేర్కొన్నారు. రక్తహీనత కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతర మహిళలకు అవగాహనా కల్పించాలని కోరారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబితా కుమారి, తహసీల్దార్ కనకయ్య, వైద్యాధికారులు, సిడిపిఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో పెద్దపల్లి జిల్లా అగ్రగామి

రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి, మార్చి 25 (మనం ప్రతినిధి): గ్రామీణ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, మన రాష్ట్రంలోని గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి జరిగి తెలంగాణకు జాతీయ అవార్డులు వస్తున్నాయని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ సతత్ పంచాయతీ వికాస్ పురస్కారం క్రింద 9అంశాలలో ఎంపికైన పంచాయతీలకు జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలతో కలిసి శనివారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి ఫలితంతోనే విజయవంతం చేశారని, దీని వలన రాష్ట్రంలోని పల్లె స్వరూపం పూర్తిగా మారిపోయిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో 20ఉత్తమ గ్రామ పంచాయతీలను ప్రకటిస్తే అందులో 19గ్రామ పంచాయతీలు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కావడం గర్వకారణమ న్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే వంద శాతం గ్రామాలు ఓడిఎఫ్ గాప్రకటించబడ్డాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలు రాష్ట్రంలోనే టాప్ 3లో ఉంటున్నాయని, దీనికి ప్రధాన కారణం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో పనిచేయడమేనని మంత్రి సూచించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 9అంశా లలో జిల్లా స్థాయిలో జాతీయ అవార్డులు సాధించిన గ్రామాలను స్ఫూర్తిగా తీసుకొని అన్ని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచించిన 9 అంశాలకు గాను ప్రతి అంశంలో టప్ 3గా నిలిచిన మూడు గ్రామాలను ఎంపిక చేసి, 27జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కమీషన్ సభ్యురాలు కటారి రేవతి రావు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ రేణుక, ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, జడ్పీటీసీలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మన ఊరు- మన బడి

-పనులకు నిధుల కొరత

లేదుమంజూరైన పనులన్నింటినీ జూన్

నెల లోగా పూర్తి చేయాలి

-వికారాబాద్ జెడ్పీ సమావేశంలో

విద్యాశాఖ మంత్రి సబిత

ఇంద్రారెడ్డి ఆదేశం

-పాల్గొన్న జడ్పీ చైర్పర్సన్ సునీత

మహేందర్ రెడ్డి

-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, మార్చి 25 ,మనం ప్రతినిధి: 'మన ఊరు- మనబడి' కింద చేపట్టిన పనులను జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని రాష్ట విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. శనివారం మద్గుల్ చిటంపల్లి లోని డిపిఆర్సి భవన్ లో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ పి.సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు -' కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తిచేసి పాఠశాల ప్రారంభోత్స వానికి అల్లా వాడుకలోకి తీసుకు రావాలని మంత్రి తెలిపారు. 'మన ఊరు- మనబడి' పనులు చేపట్టేందుకు నిధులకు ఎలాంటి కొరత లేదని, ప్రజా ప్రతినిధులు ప్రత్యేకమైన చొరవ తీసుకుని పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో దారిద్ర రేఖకు దిగువనున్న కుటుంబాలకు సంబంధి ంచిన పేద పిల్లలే ఎక్కువగా ఉంటారు కాబట్టి వారందరికీ సేవ చేసే అదృష్టం మనకు ఉందని ఆమె గుర్తు చేశారు. మన ఊరు మన బడి కింద చేపడుతున్న పనులను శాసనసభ్యులు, ఎంపీ పీలు, జడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతితుల తోపాటు అధికారులు పాఠశాలలను సందర్శించి పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని మంత్రి సూచించారు. 'మన ఊరు- మనబడి' కింద పనులు చేపట్టే విషయంలో నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజాప్రతి నిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా దీనిపై సమావేశం ఏర్పాటు చేసుకొని పంచాయతీరాజ్ శాఖ అధికారుల చేత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న దృశ్య ప్రత్యేక తరగతుల నిర్వహించడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు , అధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. జీ.వో. నెంబర్ 58, 59 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం స్థలా లను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పిం చడం జరిగిందని ఇట్టి విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. వికారా బాద్ జెడ్పి చైర్పర్సన్ పి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుండి వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ఆ గ్రామాల అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఎంపీ రికార్డులను సరియైన సమ యంలో అందించకపోవడం వల్ల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందని ఆమె సూచిస్తూ .. సకాలంలో ఎంపీ రికార్డుల

సమర్పించాలన్నారు. గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టిలను క్లోరినేషన్ చేసి నీటిని అందు బాటులోకి తేవాలని ఆమె తెలిపారు. త్రాగునీటి కోసం ఇబ్బంది ఉన్న గ్రామాలకు అత్యవసర దృశ్య బోర్డర్ మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికీ ఎక్కడైనా గ్రామాలకు బోర్లు అవసరం ఉన్నట్లు సూచిస్తే మంజూరు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. జిల్లాలో నూనె గింజల సాగుకు, తేనేటీగల పెంపకానికి రైతులను ప్రోత్సహించే దిశగా పనిచేయాలని సంబంధిత అధికారులకు చైర్పర్సన్ సూచించారు. మన జిల్లా నగరానికి అతి సమీపంలో ఉన్నందున సేంద్రియ ఎరు వుల చేత పండించిన పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందని ఈ దిశగా రైతులకు ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల జరుగుతున్న సందర్భంగా మంచి ఫలితాలు వచ్చేలా రాష్ట్రంలో జిల్లా మంచి స్థాయిలో ఉండేలా విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. వయోజన విద్య పై అవగాహన కల్పిస్తూ మహిళలకు, రైతులకు అక్షర జ్ఞానం కల్పించేందుకు కృషి చేయాలన్నారు. పల్లె దవఖానాలు , బస్తీ దవఖానాల సేవలకు మంచి పేరు వస్తుందని అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమం కూడా అందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆమె అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల అభివృద్ధికి అందించడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమా లన్నీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేసినప్పుడే విజయవంతం దిశగా వెళ్తామని అన్నారు. హరితహారం కార్యక్రమంలో నాటిన అవెన్యూ ప్లాంటేషన్ గడ్డిని తగుల పెట్టడంతో పెద్ద మొత్తంలో నష్టపోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి హరితహారం లో నాటిన మొక్కలను సంరక్షించుకునే దిశగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. నర్సరీలో పెంచే మొక్కలు మూడు నాలుగు సంవత్సరాల కునికి వచ్చే విధంగా మొక్కలను పెంచాలని కలెక్టర్ సూచించారు. సర్వసభ్య సమా వేశంలో వికారా బాద్, పరిగి శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్,కొప్పుల మహేశ్వర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి లతోపాటు జడ్పిటిసిలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిపిఆర్ తో నిండు ప్రాణాన్ని కాపాడుకునేందుకు అందరూ ప్రతిస్పందించాలి

పలు ప్రాంతాల్లో ఇటీవల వయస్సుతో నిమిత్తం లేకుండా చాలా మంది గుండెపోటుతో చనిపోతున్నారని, వారికి సకాలంలో సిపిఆర్ నిర్వహించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోశనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్సీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలకు ఆదేశాలు ఇచ్చారని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్నవారిని సిపిఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీవనశైలి ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా ఆకస్మిక గుండెపోట్లు (కార్డియాక్ అరెస్టులు) పెరిగాయని, గుండెపోటుకు గురైన వారికి వెంటనే కార్డియో పల్మనరీ రియాసిస్ట్ (సిపిఆర్) చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్న వయసు వారికి కూడా గుండెపోటు వస్తున్నాయని, గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కొరకు వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా

మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏది లేదని, మన చుట్టుప్రక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచార మిస్తూ, వాహనం వచ్చే పది నిముషాల వరకు సిపిఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు జీవితాన్నీ, కుటుంబాన్ని కాపాడగలిగిన వారమవుతామని అన్నారు. గుండె పోటు వచ్చిన వ్యక్తికి తక్షణ ప్రథమ చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడొచ్చని సిపిఆర్ పై అవగాహన ఉండడం ద్వారా మానవతా దృక్పథంతో సకాలంలో స్పందించి సిపిఆర్ నిర్వహించి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఆ దిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వాసుపత్రులల్లో పుట్టబోయే బిడ్డను నుండి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నదని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటే సమాజానికి ఆరోగ్యకరమైన మానవ వనరులను అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నదని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సర్వసభ్య సమావేశాల ద్వారా, అంగన్ వాడిల ద్వారా, మహిళా సమాఖ్య సంఘాల ద్వారా ప్రజలకు సీపీఆర్‌పై అవగాహన కల్పించాలని అన్నారు. కరోనా కాలంలో ముందున్న ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు శిక్షణ ద్వారా సత్ఫలితాలు వస్తాయన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రచారంతో సిపిఆర్ అంటే ప్రజలలో చాలా మందికి అవగాహన వచ్చిందని, కానీ ఎలా చేయాలో తెలియదని ఆకస్మికం గా కుప్పకూలిన వ్యక్తిని పలకరించి, నాడి, ఊపిరి తీసుకుంటున్నారో పరిశీలించాలని, గుండె పోటు అని నిర్ధారణకు వచ్చిన వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేస్తూ ఒక నిముషంలో 100 నుండి 120 సార్లు గుండెపై రెండు చేతులతో పుష్ అప్ చేస్తూ మధ్య మధ్య ఊపిరి

అందిస్తుండాలని, ఇటీవల హైదరాబాద్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని, ఆ స్ఫూర్తితో ఫ్రంట్ లైనర్స్ కు శిక్షణ ఇవ్వడం ద్వారా కొందరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీ బృందాలతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సిపిఆర్ నిర్వహించే ముందు ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా లేదా అని గుర్తించాలని సూచించారు. సిపిఆర్ పద్ధతి పై వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి ,కలెక్టర్ నారాయణ్ రెడ్డి ,అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ , జడ్పీ సిఈఓ జానకి రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్,డీసీసీబీ,డీసీఎంఎస్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్లు మనోహర్ రెడ్డి , కృష్ణారెడ్డి ,సుశీల్ కుమార్ గౌడ్ , జడ్పీ డిప్యూటి సిఈఓ సుభాషిణి , వైద్యాధికారులు, జిల్లా అధికారులు, జడ్పీటిసి, ఎంపీపీలు, పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ రైతుసంక్షేమ పథకాలు ఆదర్శం

- తెలంగాణలో

మళ్ళీ బీఆర్ఎస్‌దే అధికారం

- వచ్చే ఎన్నికల్లో ఉత్తమ్ దంపతులకు

రాజకీయ సన్యాసం తప్పదు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,

బొల్లం మల్లయ్యయాదవ్

హుజూర్‌నగర్,మార్చి25,మనంన్యూస్: రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్‌లు అన్నారు. హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం శనివారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగింది. ముందుగా పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నుండి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు మోటర్ సైకిల్ పై ర్యాలీగా డప్పుల నృత్యాలతో కళాకారుల ఆటలపాటలతో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్‌లు పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాష్ట్ర సమితి దేశంలో కొత్త మార్పుకు స్వీకారం చుట్టిందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు రైతులకు నిరంతర విద్యుత్, రైతుభీమా, రైతుబంధు, మద్దతు ధర, సహకార సంఘాల ద్వారా రుణాలందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. మతం పేరుతో బీజేపీ కులాల పేరుతో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో గెలిచేది మేమే అని వచ్చే ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులకు రాజకీయా సన్యాసం తప్పదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని ఢీకొట్టే సత్తా సీఎం కేసీఆర్‌కే ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో రూ. 3500ల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానని అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేస్తున్నారని ఎన్ని కేసులు వేసిన అభివృద్ధి అగదని నెలరోజుల్లో ప్రధాన రహదారి విస్తరణ పనులు, రింగ్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, వైస్ చైర్మన్ రామలింగారెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్‌లు,కౌన్సిలర్లు,బీఆర్ఎస్ ముఖ్యనా యకులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, మార్చి 25(మనం ప్రతినిధి):పెద్దపల్లి పట్టణంలోని 26వ వార్డులో 13లక్షల60వేల రూపాయలతో (జనరల్ ఫండ్0 అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శనివారం మున్సిపల్ చైర్మన్ మమతా రెడ్డి శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిలర్ అమ్రేష్, మున్సిపల్ కమీష నర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ శివ ప్రసాద్, ఎఇ సతీష్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆటోమేషన్ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు

పెద్దపల్లి, మార్చి 25 (మనంప్రతినిధి) : ఆరు నెలల ఆఫీస్ ఆటోమేషన్ కోర్సులలో ప్రవేశాలకు తెలంగాణ టెక్నికల్ బోర్డు ఎస్బీటెట్ హైదరాబాద్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు శ్రీచైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సొల్లూరి మల్లేశం తెలిపారు. పోస్టల్ ,సిగరేణి, టీఎస్పీఎస్సీ, విద్యుత్‌శాఖ వంటి సంస్థలలో జరిగే నియామకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. డిగ్రీలో కంప్యూటర్ సర్టిఫికేట్ లేని వారికి ఈకోర్సు వరమని వివరించారు. ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నం. 7013974928,9440642832గల నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

పెండింగ్ కేసులను తగ్గించేందుకు ప్రాధాన్యతనివ్వాలి

-కరీంనగర్ సి పి ఎల్ సుబ్బారాయుడు

కరీంనగర్ బ్యూరో,మార్చి25 (మనంన్యూస్): పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ హెచ్ఓ లు పెండింగ్ కేసులు తగ్గించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడు ఆదేశించారు. పెండింగ్ కేసులు పరిమిత సంఖ్యకు లోబడి ఉండాలని చెప్పారు.శనివారంనాడు కరీంనగర్ లోని పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో కమీషనరేట్ లోని ఎస్ హెచ్ఓ లు, కోర్టుడ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నేరాలను ఛేదించడాన్ని సవాల్ గా తీసుకోవడంతోపాటు నియంత్రణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. ప్రతినేర సంఘటనలో నిందితులు శిక్షింపబడేలా అన్నిస్థాయిలకు చెందిన అధికారులు పరస్పర సహకారంతో కృషిచేయాలని చెప్పారు. నిందితులు శిక్షింపబడటం ద్వారా నేరాలు నియంత్రణలోకి రావడంతోపాటు పాతనేరస్థులు జైలుశిక్షలు విధించబడుతాయనే భయంతో నేరాలకు పాల్పడకపోయే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. చిన్నచిన్న నేరసంఘటనలను నియంత్రించేందుకు ఈ-పెట్టికేసులను నమోదు చేయాలని తెలిపారు. ఆకస్మిక వాహనాల తనిఖీలతోపాటు డ్రంకెన్ డ్రైవ్ లను నిర్వహించాలని చెప్పారు. పెండింగ్ లో ఉన్న నాన్ బేలబుల్ వారెంట్లను తగ్గించాలని చెప్పారు. పెండింగ్ వారెంట్ లను అమలుచేయడం ఛాలెంజ్ గా తీసుకో వాలని తెలిపారు. పెండింగ్ వారెంట్ల అమలుద్వారా కేసుల సంఖ్య తగ్గుతుందని సూచించారు. సమర్థవం తమైన సేవలందించే అన్నిస్తాయిలకు చెందిన పోలీసుల కు ప్రోత్సహకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. సిసి కెమెరాల ఏర్పాటులో అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. సాంకేతిక కారణాలతో పనిచేయని సిసి కెమెరాలకు మరమ్మతులు చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాను



దుర్వినియోగం చేసేవారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ఏసిపి పి కాశయ్య, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లులతోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన అఫ్గానిస్థాన్..



క్రికెట్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న అఫ్గానిస్థాన్.. తనకన్నా బలమైన పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చింది. ఇరుజట్ల మధ్య మూడు టీ20 మ్యాచ్ల సిరీస్లో భాగంగా శుక్రవారం షార్జా వేదికగా జరిగిన తొలి టీ20లో పాక్ని అఫ్గాన్ 6 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. టీ20 ఫార్మాట్లో పాకిస్థా అఫ్గానిస్థాన్కిదే తొలి విజయం కావడం విశేషం. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. అఫ్గాన్ బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 92 పరుగులకే పరిమితమైంది. ఈ లక్ష్యాన్ని అఫ్గానిస్థాన్ నాలుగు వికెట్లు కోల్పోయి 13 బంతులు మిగిలుండగానే ఛేదించింది. బాబర్ అజామ్, మహమ్మద్ రిజ్వాన్ లేకుండా బరిలోకి దిగిన పాక్.. అఫ్గాన్ బౌలర్ల ధాటికి విలవిల్లాడింది. 41 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన పాకిస్థాన్ను ఇమాద్ వసీమ్ (18) ఆదుకున్నాడు. లేకుంటే ఆ జట్టు టీ20ల్లో తన అత్యల్ప స్కోరు 74 (2012లో ఆస్ట్రేలియాపై) కంటే తక్కువకే ఆలౌటయ్యేది. లక్ష్యఛేదనలో 10 ఓవర్లకు 45/4 స్కోరుతో కష్టాల్లో ఉన్న అఫ్గానిస్థాన్ను మహమ్మద్ నబీ (38), నజీబుల్లా జద్రాన్ (17) నిలకడగా ఆడి గెలిపించారు. ''పాక్‌పై మేం చాలాసార్లు స్వల్ప తేడాతో ఓడిపోయాం. ఇప్పుడు ఆ జట్టుపై తొలి విజయం సాధించినందుకు సంతోషంగా ఉంది. మున్ముందు ఇదే జోరును కొనసాగించాలనుకుంటున్నాం. అఫ్గానిస్థాన్ తరఫున ఆడుతున్నందుకు గర్వంగా ఉంది. షార్జాలో పిచ్ గురించి మాకు తెలియదు. ఇక్కడి పిచ్ పరిస్థితిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మేం టాప్ ఆర్డర్ను మెరుగుపర్చుకోవాలి'' అని మ్యాచ్ అనంతరం అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ అన్నాడు.

బుమ్రా గాయంపై వీడని సస్పెన్స్!

టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా 6 నెలలుగా క్రికెట్ కి దూరంగా ఉన్నాడు. ఆసియా కప్ 2022, టీ20వరల్ కప్ 2022, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2023 టోర్నీలు ఆడని జస్ప్రిత్ బుమ్రా.. ఐపీఎల్ 2023 సీజన్ తో పాటు ఐసీసీ వరల్ టెస్టు ఛాంపియన్ సిప్ ఫైనల్ కి కూడా దూరమయ్యాడు. జస్ప్రిత్ బుమ్రా గాయం గురించి మొదటి నుంచి సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. బుమ్రా త్వరలోనే కోలుకుని, టీ20 వరల్ కప్ 2000 టోర్నీ ఆడతాడని భారత హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కామెంట్స్ చేశాడు. అయితే అలా జరగలేదు.. తాను ఫిట్ గా ఉన్నానని, ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని జస్ప్రిత్ బుమ్రా స్వయంగా ప్రకటించాడని వార్తలు కూడా వచ్చాయి. అయితే జాతీయ క్రికెట్ అకాడమీ పెద్దలు మాత్రం జస్ప్రిత్ బుమ్రాని ఆడించి రిస్క్ చేయడం ఇష్టం లేక ఆపేస్తున్నారట. దీనికి ప్రధాన కారణం దీపక్ చాహర్.. భారత ఆల్ రౌండర్ దీపక్ చాహర్ కూడా ఇదే విధంగా వెన్ను నొప్పితో బాధపడుతూ టీమ్ కి దూరమయ్యాడు. ఐపీఎల్ 2022 సీజన్ కి ముందు వెన్ను గాయంతో ఆటకు దూరమైన దీపక్ చాహర్, పూర్తిగా కోలుకుని తిరిగి ఆడడానికి ఆరు నెలల దాకా సమయం తీసుకున్నాడు.. బుమ్రా గాయపడడంతో దీపక్ చాహర్ ని ఆసియా కప్ 2022 టోర్నీలో ఆడించాలని అనుకుంది టీమిండియా. అయితే అది కూడా వర్కవుట్ కాలేదు. బుమ్రా గాయపడిన కొన్ని రోజులకే దీపక్ చాహర్ కూడా గాయం మళ్లీ తిరగబెట్టింది. దీంతో అతను మళ్లీ ఆరు నెలల పాటు ఆటకు దూరమయ్యాడు. ఐపీఎల్ 2023 సీజన్ ద్వారా దీపక్ చాహర్ రీఎంట్రీ ఇస్తున్నాడు. జస్ప్రిత్ బుమ్రా గాయం దాదాపు ఒక్కటే రకం. అందుకే చాహర్ కి జరిగినట్టు, జస్ప్రిత్ బుమ్రా విషయంలో జరగకూడదని తెగ జాగ్రత్త పడుతుంది బీసీసీఐ. అందుకే జస్ప్రిత్ బుమ్రా ఫిటినెస్ గురించి ఎవ్వరికీ తెలియకుండా టాప్ సీక్రెట్ మెయింటైన్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది.

బీసీసీఐలో ఉన్న చాలామందికి కూడా జస్ప్రిత్ బుమ్రా గాయం స్టేటస్ గురించి తెలీదు. కేవలం ఎన్సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ మాత్రం బుమ్రాని స్పెషల్ గా పర్యవేక్షిస్తున్నాడు. బుమ్రాతో, ఫిజియోలతో మాట్లాడుతూ అతన్ని ట్రైయిన్ చేస్తున్నాడు. సెలక్షన్ కమిటీ సభ్యులకు కూడా బుమ్రా గాయం గురించి ఎలాంటి వివరాలు తెలీదు. టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మలకు కూడా జస్ప్రిత్ బుమ్రా గురించి ఎలాంటి విషయాలు తెలియకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నిజానికి అతను గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడు.. అయితే వెంటనే ఆడిస్తే మళ్లీ గాయపడే అవకాశాలు ఉన్నాయని ఉద్దేశంతో అతన్ని దాచి పెట్టి బీసీసీఐ మానిటర్ చేస్తోంది. వన్డే వరల్ కప్ 2023 టోర్నీ గురించి కాకుండా, వచ్చే నాలుగైదు ఏళ్ల బుమ్రా భవిష్యత్ ని దృష్టిని పెట్టుకుని.. ఈ విధంగా చేస్తోందని ఓ బీసీసీఐ అధికారి వెల్లడించారు.

నీతూ గంగాస్‌కు 'గోల్డ్ మెడల్'

మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్స్ లో భారత బాక్సర్ల పంచ్ అదురుతోంది. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్ ఫైనల్స్‌లో సావీటీ బూరా, నీతూ గంగాస్ ఈరోజు ఆడుతున్నారు. 48 కేజీల విభాగంలో బాక్సర్ నీతూ గంగాస్ ప్రపంచ ఛాంపియన్గా నిలిచింది. ఫైనల్లో మంగోలియా బాక్సర్ లుత్సాయిఖ్హా 5–0 తేడాతో నీతూ విజయం సాధించింది. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్స్ ఫైనల్స్‌లో సావీటీ బూరా , నీతూ గంగాస్ ఈరోజు ఆడుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి మ్యాచ్లు ప్రారంభమయ్యాయి. 48 కేజీలులతో నీతూ.. మంగోలియాకు చెందిన ల్యుఖాన్ అల్టాన్సెట్సేగ్ తో తలపడింది. ఈ పోటీలో విజయం సాధించిన నీతూ గంగాస్ బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇక, 81 కేజీలలో సావీటీ బూరా..చైనాకు చెందిన లీనా వాంగ్ తలపడింది. గతంలో భారత్కు చెందిన మేరీకోమ్, సరితా దేవి, జెన్నీ ఆర్ఎల్, లేఖ కేసీ, నిఖత్ జరీన్ ఇప్పటి వరకు ప్రపంచ ఛాంపియన్లుగా అవతరించగా.. ఇప్పుడు ఆ జాబితాలో నీతూ సైతం చేరింది. కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాలు కొల్లగొట్టిన నీతు.. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్లోనూ తాజాగా తన సత్తా చాటింది.కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్ నీతు గంగాస్ (48 కేజీలు), 52 కేజీల ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ (50 కేజీలు), 69 కేజీల ఒలింపిక్ కాంస్య పతక విజేత లోవ్లినా బోర్గొహైన్ (75 కేజీలు) ఆసియా రికార్డు ఛాంపియన్ సావీటీ బూరా (75 కేజీలు) ప్రపంచ

మహిళల బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఫైనల్స్ కోసం పోటీ పడ్డారు. నీతూ, సావీటీ శనివారం బరిలో నిలిచారు. నిఖత్, లోవ్లినా ఆదివారం బరిలోకి దిగనున్నారు. 17 సంవత్సరాల క్రితం జరిగిన ఫైనల్స్లో ఐదుగురు భారతీయుల్లో నలుగురు అత్యుత్తమ గౌరవాన్ని పొందారు. రిఫరీ స్టాప్స్ కాంటెస్ట్ (ఖఇ) విజయాల హ్యాట్రిక్ తర్వాత నీతు తన ఒత్తిడిని తగ్గించుకుంది. సెమీఫైనల్స్లో వరలడ్స్ రజత పతక విజేత, ఆసియా ఛాంపియన్ అలువా బల్కిబెకోవాతో జరిగిన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. మంగోలియన్ రెండుసార్లు ఆసియా కాంస్య పతక విజేత అల్టాంట్సెట్సెగ్ లుత్సాయిఖాన్తో జరిగిన అత్యుత్తమ ప్రదర్శనను పునరావృతం చేసింది.తొమ్మిదేళ్ల క్రితం రజతం సాధించిన 30 ఏళ్ల సావీటీకి, ఇద్దరు గట్టి ప్రత్యర్థులను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించడం పెద్ద విజయం. చైనాకు చెందిన 2018 ప్రపంచ ఛాంపియన్ లీనా వాంగ్ ఆమె విజయం సాధించింది. తన రజత పతకాన్ని స్వర్ణంగా మార్చుకోవడానికి నాకు గోల్డెన్ ఛాన్స్ ఉంది అని సావీటీ చెప్పింది.

ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబై ఇండియన్స్ ఢీ..

రేపే ఫైనల్ పోరు..

మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) ఫైనల్ మ్యాచ్ రేపు జరగనుంది. తుదిపోరులో ఢిల్లీతో ముంబై అమీతుమీ తేల్చుకోనుంది. ఆదివారం ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ ముంబై ఇండియన్స్తో తలపడనుంది. ఆదివారం రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఢిల్లీ క్యాపిటల్స్ , ముంబై ఇండియన్స్ రెండూ లీగ్ దశను 12 పాయింట్లతో సాధించాయి. గ్కిజౌ 2023 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ లో ఆది నుంచి నిలకడైన ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న ముంబై ఇండియన్స్.. కీలకమైన ఎలిమినేటర్ లో కూడా ఆల్ రౌండ్ షో తో దుమ్మురేపింది. స్కిప్పర్ హర్మన్ప్రీత్ కౌర్ ఫామ్ చాలా ఆందోళన కలిగిస్తుంది. శుక్రవారం యూపీ వారియర్స్తో జరిగిన ఎలిమినేటర్లో నాట్ స్కివర్-బ్రంట్ అజేయంగా 72 పరుగులు చేసి ఉండకపోతే, ముంబై ఫైనల్కు వచ్చేది కాదు. ఎలిమినేటర్లో హర్మన్ప్రీత్ కేవలం 14 పరుగులు చేసింది.సీజన్ ఆరంభం నుంచి చక్కటి ప్రదర్శనతో సత్తాచాటిన ముంబై.. శుక్రవారం జరిగిన ఎలిమినేటర్లో 72 పరుగుల తేడాతో యూపీ వారియర్స్ను చిత్తు చేసింది. ఆదివారం జరుగనున్న తుదిపోరులో ఢిల్లీ క్యాపిటల్స్తో ముంబై ట్రోఫీ కోసం తలపడనుంది. ఢిల్లీ, ముంబై గ్రూప్ దశలో ఒకదానితో ఒకటి భారీ విజయాలను నమోదు చేశాయి. ఒకే 12 పాయింట్లతో ముగించాయి. నికర రన్ రేట్ మాత్రమే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నాయి.గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించడం ద్వారా ముంబై ఇండియన్స్ తమ సత్తాను చాటుకుంది. బ్రబౌర్న్ స్టేడియంలో వారి రికార్డును పరిశీలిస్తే.., ముంబై ఇండియన్స్ పైచేయి సాధించింది. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్లోనూ రెండు గెలిచింది. ఒక మ్యాచ్లో ఓడిపోయింది. కాగా, ఢిల్లీ కెప్టెన్ మెగ్ లానింగ్.. ఎనిమిది మ్యాచ్లో మొత్తం 310 పరుగులు చేసి 2023 ఫైనల్లో టోర్నమెంట్లో అత్యధిక రన్-స్కోరర్గా నిలిచింది. ఇక ముంబైకి చెందిన నాట్ స్కివర్-బ్రంట్ తొమ్మిది ఇన్నింగ్సలో 272 పరుగులతో రెండో స్థానంలో ఉంది. టోర్నమెంట్లో అత్యధిక వికెట్లు తీసిన టాప్-ఐదు ఆటగాళ్ల జాబితాలో కూడాముంబై ఆధిపత్యం చెలాయించింది. సైకా ఇషాక్ (15 వికెట్లు), అమేలియా కెర్ (13), హేలీ మాథ్యూస్ (13), ఇస్సీ వాంగ్ (12) టాప్-5 జాబితాలో ఉన్నారు.

2019 వరల్డ్ కప్ సమయంలో ఇదే సమస్య ఎదురైంది: జహీర్‌ఖాన్

ఈ ఏడాది అక్టోబర్- నవంబర్ మధ్య ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగా ఈవెంట్కు భారతే ఆతిథ్యం ఇవ్వనుండటం విశేషం. 2019 ప్రపంచకప్లో సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో పరాజయం పాలైన టీమ్ఇం డియా.. ఈ సారి ఎలాగైనా ఛాంపియన్గా నిలిచి మూడోసారి కప్పి ముద్దాడాలని ప్రణాళికలు రచిస్తోంది. అయితే, ప్రపంచకప్ సమీస్తున్న వేళ కీలక ఆటగాళ్లు గాయాల బారినపడుతుండటం టీమ్ఇండియాను కలవరపెడుతోంది. దీనికితోడు బ్యాటింగ్ ఆర్డర్లో ఇప్పటికీ కొన్ని లోపాలున్నాయి. ముఖ్యంగా నాలుగో స్థానంలో ఆడించడానికి పర్మినెంట్ ప్లేయర్ని గుర్తించలేకపోతోంది. ఈ స్థానంలో శ్రేయస్ అయ్యర్ నిలకడగా ఆడినా అతడు గాయాల బారినపడుతూ జట్టుకు దూరమవు తున్నాడు. ఈ నేపథ్యంలో భారత్ మాజీ పేసర్ జహీర్ఖాన్ కీలక సూచనలు చేశాడు. 2019 ప్రపంచకప్ సమయంలో టీమ్ఇండియా ఇలాంటి సమస్యనే ఎదుర్కొందని, వీలైనంత త్వరగా నాలుగో స్థానంలో ఆడే దుకు బ్యాటర్ని గుర్తించాలని సూచించాడు. ''బ్యాటింగ్ ఆర్డర్‌పై కచ్చితంగా మరోసారి సమీక్షించుకోవాలి. మళ్లీ నాలుగో స్థానంలో ఆడే బ్యాటర్ని గుర్తించాలి. ఇదే సమస్య 2019 ప్రపంచ కప్ సమయంలో కూడా ఎదురైంది. నాలుగు సంవత్సరాల తర్వాత కూడా మనం అదే సమస్య గురించి మాట్లాడుకుంటున్నాం. నాలుగో స్థానంలో ఆడించేందుకు శ్రేయస్ అయ్యర్ని గుర్తించారని నాకు తెలుసు. అతడు తన బాధ్యతను చక్కగా నిర్వర్తించాడు. కానీ, శ్రేయస్ ఇప్పుడు గాయపడ్డాడు. అతడు దీర్ఘకాలం గాయం నుంచి కోలుకోకపోతే ఈ సమస్య నుంచి బయటపడటానికి పరిష్కార మార్గాలను వెతకాల్సి ఉంటుంది'' అని జహీర్‌ఖాన్ అన్నాడు.

'నాటు నాటు' కేవలం ఫాస్ట్ బీట్ మాత్రమే..

అవార్డు వస్తుందనుకోలేదు: కీరవాణి



భారతీయ సినీ ప్రేక్షకులతో పాటు, హాలీవుడ్ను సైతం ఉర్రూతలూగించిన పాట 'నాటు నాటు'. అశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న ఈ పాటకు ఆస్కార్ సైతం ఫిదా అయింది. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో సంగీత దర్శకులు ఎం.ఎం.కీరవాణి (ఝుఝు జ్హుట్టుర్హుజీ), గేయ రచయిత చంద్రబోస్లు అకాడమీ అవార్డును అందుకున్నారు. అవార్డుల వేడుక అనంతరం ఇటీవల భారత్కు తిరిగి వచ్చిన కీరవాణి 'నాటు నాటు' పాట గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సంగీతపరంగా చూస్తే 'నాటు నాటు' గొప్ప పాటేమీ కాదని, అయితే, స్పెషల్ కమర్షియల్ సాంగ్ అన్నారు. దర్శకుడు రాజమౌళి మేకింగ్, ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ వల్లే ఆ పాటకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ''నాటు నాటు' ఒక మాస్ సాంగ్. డ్యాన్స్ వేయాలనిపించే సాంగ్. టెక్నికల్గా, కళాత్మకంగా మాట్లాడితే, ప్రతిభను చూపించడానికి వీలుండే, శాస్త్రీయ సంగీతం, గొప్ప కవిత్వం, ఇంకా సంక్లిష్టమైన ఆర్కెస్ట్రేషన్ (మ్యూజిక్ నోట్స్ అధ్యయనం చేయడం)కు ఆస్కార్ అవార్డులు వస్తాయని మీరు ఆశించవచ్చు. అయితే, 'నాటు నాటు' బ్రహ్మాండమైన కమర్షియల్ సాంగ్. ఫాస్ట్ బీట్ నంబర్. ఆస్కార్ సంగతి పక్కన పెట్టండి. అసలు అవార్డు వస్తుందని కలలో కూడా ఊహించని పాట'' అని కీరవాణి అభిప్రాయపడ్డారు.ఇక పాటను తెరకెక్కించిన తీరు, డ్యాన్స్ వల్లే 'నాటు నాటు' ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని కీరవాణి అన్నారు. ''దర్శకుడి మేకింగ్, కొరియోగ్రాఫర్ వల్ల పాటకు ఆకర్షణ వచ్చింది. పాటను తరచి చూస్తే, సినిమా కథకు మిళితమై ఇందులో ఒక చిన్న కథ కూడా ఉంటుంది. ఇక స్పెషల్ సిగ్నేచర్ డ్యాన్స్ స్టెప్ల వల్ల విపరీతంగా వైరల్ అయింది. ఈ క్రెడిట్ మొత్తం రాజమౌళి, ప్రేమ్ రక్షిత్లకు దక్కుతుంది. అలాగే చంద్రబోస్కు కూడా. ఈ విషయాన్ని గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కార్యక్రమంలోనే చెప్పాను. ప్రపంచం మొత్తం కేవలం రెండు లైన్లను గుర్తు పెట్టుకుంది. 'నాటు నాటు వీరనాటు.. నాటు నాటు ఊరనాటు' వీటిని సృష్టించిన ఘనత చంద్రబోస్కే దక్కుతుంది. తమిళ్, మలయాళం, హిందీల్లో కూడా ఈ పాట చేశాం. కానీ, తెలుగు పాటనే ఆస్కార్కు రిజిస్టర్ చేశాం. ఈ విషయంలో చంద్రబోస్ అదృష్టవంతుడు. తెలుగు వెర్షన్ వింటుంటే రిథమిక్గా ఉండటమే కాదు మరింత ఉత్సాహాన్ని కూడా ఇస్తుంది. ఇతర భాషా రచయితలు కూడా తమ వంతు కృషి చేశారు. పాట కన్నా కూడా 'నాటు నాటు' అందరి నోటా ఒక మంత్రంలా మారిపోయింది'' అని చెప్పుకొచ్చారు. తనని ప్రతిదానికీ 'ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్' అనడం నచ్చదని కీరవాణి చెప్పారు. అది తన పనిని తక్కువ చేసినట్లు అవుతుందన్నారు. ''ఆస్కార్ అనేది చాలా పెద్ద పేరు. ప్రజలు దాన్ని ట్యాగ్ చేస్తుంటారు. 'ఫలానా ఆయన ఆస్కార్ విన్నర్', 'ఆస్కార్ విన్నర్ ఎక్స్లైజ్' అంటూ పిలుస్తారు. ఒకట్రెండుసార్లు బాగానే ఉంటుంది. ప్రతిసారీ అలా పిలుస్తుంటే ఆ 'ఎక్స్లైజ్'కు విలువ ఏం ఉంటుంది'' అని పేర్కొన్నారు. ఎన్టీఆర్, రామ్చరణ్ కథానాయకులుగా నటించిన 'ఆర్ఆర్ఆర్' విడుదలై మార్చి 25తో ఏడాది పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ.1200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

మనం సినిమా

'రంగమార్తాండ' చూసి భావోద్వేగానికి గురయ్యా: చిరంజీవి

'రంగమార్తాండ'పై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరూ చూడాల్సిన చిత్రమిదని అన్నారు. భావోద్వేగాలతో నిండిన ఇలాంటి అపురూప చిత్రాలను అందరూ ఆదరించాలని కోరారు. ఈ మేరకు చిత్రబృందాన్ని మెచ్చుకుంటూ ఆయన శనివారం ఉదయం ట్వీట్స్ చేశారు. ''రంగమార్తాండ' చూశాను. ఈ మధ్యకాలంలో వచ్చిన ఒక మంచి చిత్రం ఇది. ప్రతి ఆర్టిస్టుకు తన జీవితాన్నే కళ్ల ముందు చూస్తున్న భావన కలుగుతుంది. ఈ చిత్రం ఓ 'త్రివేణీ సంగమం'లా అనిపించింది. కృష్ణవంశీ లాంటి ఓ క్రియేటివ్ దర్శకుడు, ప్రకాశ్రాజ్ లాంటి జాతీయ ఉత్తమ నటుడు, హాస్యబ్రహ్మానందం.. వారి పనితనం, ముఖ్యంగా ఆ ఇద్దరు అద్భుతమైన నటుల నటన ఎంతో భావోద్వేగానికి గురి చేసింది. బ్రహ్మానందం ఇలాంటి ఉద్విగ్నభరితమైన పాత్ర చేయడం ఇదే తొలిసారి. సెకండాఫ్ మొత్తం అప్రయత్నంగానే కన్నీరు వచ్చేసింది. ఇలాంటి చిత్రాలను అందరూ చూసి ఆదరించాలి. రసవత్తరమైన చిత్రాన్ని తెరకెక్కించిన కృష్ణవంశీ, ప్రకాశ్రాజ్, రమ్యకృష్ణ.. చిత్ర యూనిట్ మొత్తానికి నా అభినందనలు'' అని చిరంజీవి పేర్కొన్నారు. మరాఠీలో మంచి విజయాన్ని అందుకున్న 'నటసామ్రాట్'కు రీమేక్గా ఈ సినిమా రూపుదిద్దుకుంది. రంగస్థల నటుడిగా పేరుపొందిన రాఘవరావు (ప్రకాశ్రాజ్).. తన జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు? అనే ఆసక్తికర అంశాలతో ఈ సినిమా తెరకెక్కింది. రాఘవరావు సతీమణిగా రమ్యకృష్ణ నటించగా.. ఆయన స్నేహితుడి పాత్రలో బ్రహ్మానందం కీలకపాత్ర పోషించారు. రాహుల్ సిప్లిగంజ్, శివాత్మిక, అనసూయ.. తదితరులు ఆయా పాత్రల్లో నటించి మెప్పించారు. సినిమాకు వస్తోన్న రెస్పాన్స్, మరీ ముఖ్యంగా బ్రహ్మానందం పాత్రకు వస్తోన్న ఆదరణ చూసి.. ఇటీవల చిరంజీవి, రామ్చరణ్ ఆయన్ని సన్మానించారు.

ఆ సమయంలో బయటకు కూడా రావాలనుకోలేదు: సమంత

మయోసైటిస్ వ్యాధి నుంచి క్రమంగా కోలుకుంటున్నట్లు అగ్ర కథానాయిక సమంత తెలిపారు. ఆమె కీలక పాత్రలో నటించిన చిత్రం 'శాకుంతలం'. గుణశేఖర్ దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన తాజాగా ఆరోగ్య పరిస్థితి గురించి సామ్ చెప్పుకొచ్చారు. ''మయోసై టిస్' నిర్ధారణ అయిన తొలిరోజుల్లో చాలా బలహీనంగా అనిపించేది. 'యశోద' చిత్ర సమయంలో ఆరోగ్యం ఇంకా వీక్ అయింది. అలాగే ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొన్నా. ఇంటర్వ్యూలు ఇవ్వడానికి కూడా ఓపిక ఉండేది కాదు. ఎన్నో మందులు తీసుకోవాల్సి వచ్చేది. సినిమా నా భుజాలపై ఉండటంతో బాధ్యతగా భావించి అతి కష్టంగానే ఒక ఇంటర్వ్యూ అయినా చేయాలనుకున్నా. ఆ తర్వాత క్రమంలో నా ఆరోగ్యం మెరుగుపడుతూ వచ్చింది. ఇప్పుడు 'శాకుంతలం' కోసం ఆరోగ్యం సహకరిస్తోంది. మయోసైటిస్ నుంచి కోలుకుంటూ ధైర్యంగా ఉన్నా'' అని సమంత తెలిపింది.గుణశేఖర్ శాకుంతలం కథ చెప్పగానే వెంటనే సున్నితంగా తిరస్కరించానని సమంత వెల్లడించారు. ఇందుకు మూడేళ్లుగా తనలో ఉన్న భయమే కారణమని అన్నారు. 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్సిరీస్ తర్వాత శాకుంతలం కథ విన్నానని, కానీ గుణశేఖర్ ఒప్పించి ఈ చిత్రంలో చేయించారని వివరించారు. ఇందులోని పాత్ర ఆహార్యం కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు. అలాగే తన వ్యాయామాలు, వర్కవుట్లు, డైట్ కూడా మార్చుకున్నట్లు సమంత వివరించారు. శాకుంతలం చిత్రాన్ని వదులుకుంటే తన కలను సాకారమయి ఉండేది కాదన్నారు. ఏప్రిల్ 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలవుతున్న 'శాకుంతలం' ప్రేక్షకుల ముందుకు రానుంది. దేవ్ మోహన్, సచిన్ ఖేడ్కర్, మోహన్బాబు, అదితి బాలన్, అనన్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని నీలిమ గుణ నిర్మిస్తున్నారు. మరోవైపు సమంత విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషి'లో నటిస్తున్నారు. అలాగే 'సిటాడెల్' వెబ్సిరీస్ ఇండియన్ వెర్షన్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు.

నా వల్లే 'ఆర్ఆర్ఆర్'కు ఆస్కార్ వచ్చింది

బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్

'ఆర్ఆర్ఆర్' చిత్రానికి 'ఆస్కార్' రావడం పట్ల బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ స్పందించారు. తన వల్లే ఆస్కార్ వచ్చిందంటూ సరదాగా వ్యాఖ్యలు చేశారు. తన తదుపరి చిత్రం 'భోలా' ప్రమోషలో భాగంగా కపిల్ శర్మ షోలో పాల్గొన్న ఆయన్ని.. ''ఆర్ఆర్ఆర్' చిత్రానికి ఆస్కార్ వచ్చింది కదా. అందులో మీరూ నటించారు కాబట్టి ఆ సినిమాకు సంబంధించి ఏదైనా విశేషాలు పంచుకోగలరు?'' అని వ్యాఖ్యాత కోరాడు. దీనిపై అజయ్ స్పందిస్తూ.. ''నా వల్లే ఆస్కార్ వచ్చింది. ఒకవేళ నేనే ఈ పాటకు డ్యాన్స్ చేసుంటే ఏమయ్యేదో తెలుసుగా..!'' అంటూ సరదాగా నవ్వులు పూయించారు. ఆయన మాటతో ఆ షోలో ఉన్న వారందరూ చిరునవ్వులు చిందించారు. 'దృశ్యం 2' తర్వాత అజయ్ దేవ్గణ్ నటించిన చిత్రం 'భోలా'. తమిళంలో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న కార్తి 'ఖైదీ'కి రీమేక్గా ఇది సిద్ధమైంది. టబు కీలకపాత్ర పోషించారు. మార్చి 30 ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక, 'ఆర్ఆర్ఆర్' విషయానికి గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈసినిమా ప్రపంచవ్యాప్తంగా సూపర్ సక్సెస్ సొంతం చేసుకుంది. ఇందులో అజయ్ దేవగణ్ కీలకపాత్ర పోషించారు. సీతారామరాజు తండ్రి పాత్రలో ఆయన కనిపించారు.

పల్లెటూరి మనుషుల కథే 'ఏందిరా ఈ పంచాయితీ'



భరత్, విషికా లక్ష్మణ్లు హీరో హీరోయిన్లుగా ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏందిరా ఈ పంచాయితీ'. ఈ మూవీతో గంగాధర దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఇవ్వబోతున్నారు. ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్ మీద ప్రదీప్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ లోగో పోస్టర్ను రిలీజ్ చేశారు.ఈ పోస్టర్ను సరిగ్గా గమనిస్తే.. 'పల్లెటూరి వాతావరణం, అక్కడ జరిగే గొడవలు, రకరకాల మనుషుల గురించే ప్రధానంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. కత్తెర, కోడి, బోరింగ్, తాటి చెట్లు, మనుషులు పరిగెత్తడం వంటివి టైటిల్ పోస్టర్లో ఆసక్తి కలిగిస్తున్నాయి. అంటే ఒక ఊరిలో ఉండే సహజమైన వాతావరణాన్ని తెరపై ఆవిష్కరించబోతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ సినిమాకు కెమెరామెన్గా సతీశ్, పీఆర్ (పెద్దపల్లి రోహిత్) సంగీత దర్శకుడిగా, జేపీ ఎడిటర్గా వ్యవహరిస్తున్నారు. వెంకట్ పాల్గొన్నారు, ప్రియాంక ఎరుకల ఈ చిత్రానికి మాటలు అందించారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు. ఈసినిమాలోకాశీ విశ్వనాథ్, తోటపల్లి మధు, రవి వర్మ, ప్రేమ్ సాగర్, సమీర్, విజయ్, చిత్తూరుకుర్రాడుతేజవంటి ముఖ్య పాత్రల్లో నటించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.